విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

గురువారం 08 మే 2025 8 పేజీలు

విజయవాడ నగరంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడేవారిపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఒకటికి మించి వెంటవెంటనే కేసులు నమోదైతే రౌడీషీట్ తెరుస్తున్నారు. కేవలం జనవరి నుంచి విజయవాడ పరిధిలో కొత్తగా 26 మందిపై రౌడీషీట్లు తెరిచినట్లు తెలిసింది. వీటిలో అత్యధికంగా భవానీపురం స్టేషన్‌లోనే 20 మందిపై రౌడీషీట్లు తెరిచినట్లు సమాచారం.

రౌడీషీటర్లు @ 380

- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు
- జనవరి నుంచి కొత్తగా 26 మందిపై రౌడీషీట్లు
- భవానీపురంలోనే 20 మందికి పైగా కొత్తగా షీట్లు

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: నగరంలోని ఐదు జోన్ల పరిధిలో దాదాపు 380 మందిపై రౌడీషీట్లు ఉన్నాయి. వీరందరిని ప్రతి వారం పోలీస్ స్టేషన్లకు పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. వారిపై నిరంతరం నిఘా పెడుతున్నారు. అదే సమయంలో సత్ప్రవర్తన, అనారోగ్యం, హైకోర్టు ఆదేశాల మేరకు కొందరిపై మిగతా 2 లో ...

సమష్టి కృషితో విజయం

శంకర్‌విలాస్ ఆర్వోబీ శంకుస్థాపనలో పెమ్మసాని చంద్రశేఖర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఈ ఫ్లై ఓవర్ మంజూరు ఫలితం అంతా పెమ్మసాని వల్లే జరిగిందని అందరూ అంటున్నారు. ఏదైనా ఒకే వ్యక్తి వల్ల ఏ అభివృద్ధి జరగదు. కూటమి ప్రభుత్వాన్ని నమ్మి మాకు ఓట్లు వేసి విజయాన్ని అందించిన ఓటర్లకు, ప్రజలకు, నన్ను నమ్మి నాకు టికెట్ అందించిన నారా చంద్రబాబునాయుడుకి, నన్ను ప్రోత్సహించిన పవన్ కళ్యాణ్‌కి, ఈ ప్రాజెక్టులను ప్రతిపాదించినప్పుడు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటూ అనుమతులు మంజూరు మిగతా 2 లో ...

సువర్ణ జిల్లాగా మారుస్తాం

గుడివాడలో సమీక్షలో మంత్రులు వాసంశెట్టి సుభాష్, కొల్లు రవీంద్ర

విశాలాంధ్ర-గుడివాడ: ఎంతో ప్రాముఖ్యత కలిగిన కృష్ణాజిల్లాను కూటమి ప్రభుత్వంలో సువర్ణ జిల్లాగా అభివృద్ధి చేస్తామని ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, మంత్రి కొల్లు రవీంద్రలు అన్నారు. బుధవారం స్థానిక గుడివాడ ఆఫీసర్స్‌క్లబ్‌లో కృష్ణాజిల్లాలోని నియోజకవర్గాల అభివృద్ధిపై ఇంచార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్, మంత్రి కొల్లు రవీంద్ర నేతృత్వంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌లు పాల్గొని తమ నియోజకవర్గాల్లోని సమస్యలు మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. గుడివాడ నియోజకవర్గంలో రోడ్లు, కాల్వలు, మిగతా 2 లో ...

రాజధానికి గేట్‌వే

'విజయవాడ'

- బ్రాండ్ ఇమేజ్ టైటిల్ ఎంపికకు కమిటీలు
- ఔత్సాహికులు ఈ నెల 10వ తేదీలోగా ఎంట్రీలు పంపండి : కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విశాలాంధ్ర-విజయవాడ: అమరావతి నిర్మాణ పనులు పునఃప్రారంభమైన శుభతరుణంలో రాజధానికి గేట్‌వే నగరమైన విజయవాడకు గుర్తింపు తెచ్చేందుకు నిర్వహిస్తున్న బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని, టైటిల్, ట్యాగ్‌లైన్ ఎంపికకు ప్రత్యేకంగా కమిటీ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ బుధవారం తెలిపారు. చివరి అవకాశంగా ఔత్సాహికులు మే 10 వరకు తమ బ్రాండ్ టైటిల్, ట్యాగ్‌లైన్ ఎంట్రీలను అధికారిక మెయిల్‌కు మిగతా 2 లో ...

ప్రజా సమస్యలపై

ఉద్యమాలు ఉధృతం

మారుతి వరప్రసాద్

విశాలాంధ్ర-కారంపూడి: ప్రజల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలను ఉధృతం చేస్తామని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ అన్నారు. బుధవారం ఆదినారాయణ కాలనీలోని స్థూపం వద్ద పట్టణ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మారుతివరప్రసాద్ మాట్లాడుతూ ఇంటి స్థలాలు, ఇంటి నిర్మాణం, రేషన్ కార్డులు, పెన్షన్‌లు వంటి పథకాలు అర్హులైన పేదలకి ప్రభుత్వం అందించేవరకు సీపీఐ పోరాటాలు చేస్తుందన్నారు. దివంగత ఆదినారాయణ మిగతా 2 లో ...

గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అధ్యక్షతన బుధవారం జరిగింది. సమావేశంలో ప్రధానంగా పారిశుద్ధ్యం, తాగునీరు, అభివృద్ధి పనులపై చర్చించారు. గుంటూరులో పారిశుద్ధ్యం సంతృప్తికర స్థాయిలో లేదని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అసహనం వ్యక్తం చేశారు. దీని కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. సిబ్బంది లేక పారిశుద్ధ్యం క్షీణిస్తుందని కార్పొరేటర్లు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి వార్డులో అవసరమైన మేర సిబ్బందిని నియమించాలని వారు కోరారు.

(మొదటి పేజీ తరువాయి)

సమష్టి కృషితో విజయం

చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ గారికి, ప్రతి అంశంలోను సహకరించిన ప్రధాని నరేంద్ర మోదీకి ఇలా ప్రతి ఒక్కరికి ఈ ప్రాజెక్టుల అమలులో, అనుమతుల మంజూరులో భాగముంది అని కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. బ్రిడ్జ్ డిజైన్లు, కన్స్ట్రక్షన్లు వంటి అనేక పనుల్లో ఎమ్మెల్యేలు, కలెక్టర్, మేయర్ అందరూ కో-ఆర్డినేట్ చేసినప్పుడు మాత్రమే ఇలాంటి మంచి ప్రాజెక్టులు అందుబాటులోకి తేవడంలో సహకరించారు. శంకర్ విలాస్ రోడ్డు ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి చేపట్టిన శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్, జిల్లా ఇంచార్జ్ మంత్రి మరియు పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్, మేయర్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కలెక్టర్ మొదలగు వారు పాల్గొన్నారు. వేదమంత్రాల పఠనంతో శాస్త్రోక్తంగా భూమి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్ అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి పెమ్మసాని మాట్లాడుతూ ఈ ప్రాజెక్టును తీసుకొచ్చినప్పుడు ఎన్నో అపోహలు ఉన్నాయి. కానీ వాస్తవాలు ప్రజలకు తెలియాలి. జిల్లా ఇంచార్జ్ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ దేశ సమైక్యత కోసం, రాష్ట్ర అభివృద్ధికి పునరంకితమవుదామని పిలుపునిచ్చారు. నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, ఎమ్మెల్యేలు మహమ్మద్ నసీర్ అహ్మద్, నక్కా ఆనంద బాబు, తెనాలి శ్రావణ్ కుమార్, బూర్ల రామాంజనేయులు, గల్లా మాధవి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మొదలగువారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గుంటూరు నగరంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమం అని, ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందిస్తామని తెలిపారు. నగరాన్ని అభివృద్ధి చేసే క్రమంలో అందరూ సహకరించి మద్దతుగా నిలవాలని కోరారు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ మాట్లాడుతూ బ్రిడ్జి వేగవంతంగా పూర్తి చేయడానికి కృషి చేస్తానని జిల్లా యంత్రాంగం తరపున తెలియజేస్తున్నానన్నారు. కార్యక్రమంలో కమిషనర్ పులి శ్రీనివాసరావు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సువర్ణ జిల్లాగా మారుస్తాం

ఇతర ప్రధాన సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువచ్చిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, నియోజకవర్గంలో ఆక్వా రైతుల ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. గుడివాడ ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరించడమే కాకుండా అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యేలా మంత్రులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యేలు కృష్ణ ప్రసాద్, కుమార్ రాజా, తమ నియోజకవర్గాల్లోని సమస్యలు మంత్రులు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, కొల్లు రవీంద్రలు మాట్లాడుతూ 11 నెలల కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి మరియు సంక్షేమం సమపాళ్లలో జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో గుడి వాడ ఆర్డిఓ బాలసుబ్రమణ్యం, కమిషనర్ సింహాద్రి మనోహర్, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు పిన్నమనేని బాబ్జి, జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి పట్టణ, రూరల్ మండలాల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చాత్రగడ్డ రవి, లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహనరావు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

రాజధానికి గేట్వే విజయవాడ

పంపాలని కలెక్టర్ కోరారు. ఔత్సాహికుల పేరు, చిరునామా, మొబైల్ నంబరును కూడా తెలియజేయాలన్నారు. విజయవాడ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా సరైన బ్రాండ్ నేమ్, ట్యాగ్ లైన్ను సూచించి, ఎంపికైన వారికి నగరంలో సముచిత గుర్తింపు లభించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇలాంటి గౌరవాన్ని సొంతం చేసుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఔత్సాహికులు ఎంట్రీలు పంపాలని కోరారు. విజయవాడ భౌగోళిక, చారిత్రక, సాంస్కృతిక ఔన్నత్యాన్ని చాటిచెప్పేలా, నగరానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చి దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించే ఉద్దేశంతో బ్రాండ్ ఇమేజ్ టైటిల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా టైటిల్, ట్యాగ్లైన్లను సూచించాలని ఔత్సాహికుల నుంచి ఎంట్రీలను ఈ-మెయిల్ ద్వారా పంపాలని కోరగా ఇప్పటివరకు 250కు పైగా ఎంట్రీల ద్వారా అద్భుతమైన టైటిల్లను, ట్యాగ్లైన్లను ఔత్సాహికులు సూచించారన్నారు. మే 10 వరకు వచ్చిన ఎంట్రీలను క్షుణ్ణంగా పరిశీలించి, బ్రాండ్ ఇమేజ్ టైటిల్ను ఎంపిక చేసేందుకు ప్రత్యేక కమిటీని నియమించామన్నారు. కమిటీలో విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఛైర్మన్గా, జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి సభ్య కన్వీనర్గా ఆంధ్రప్రదేశ్ హోటళ్ల అసోసియేషన్, ఏపీ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ ప్రతినిధులతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా టూరిజం అధికారి, ఎండోమెంట్స్ అసిస్టెంట్ కమిషనర్లను సభ్యులుగా నియమించినట్లు వివరించారు. పోటీలో విజేతకు ఆకర్షణీయ నగదు బహుమతులను అందించి, సత్కరించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

రౌడీషీటర్లు @380

రౌడీషీట్లు తొలగించారు.

డివిజన్ల వారీగా రౌడీషీట్లు ఇలా...

పశ్చిమ డివిజను పరిధిలోని ఇబ్రహీంపట్నంలో మొత్తం 19 మందిపై రౌడీషీట్లు ఉన్నాయి. ఈ ఏడాది కొత్తగా ఎవరిపై రౌడీషీట్లు తెరవలేదు. తొలగించలేదు. భవానీపురం స్టేషన్ పరిధిలో 54 మందిపై రౌడీషీట్లు ఉన్నాయి. జనవరి నుంచి కొత్తగా 20 మందికి పైగా రౌడీషీటర్లు తెరిచారు. ఎవరిపైనా రౌడీషీట్ తొలగించలేదు. వన్టౌన్ స్టేషన్ పరిధిలో 14 మందిపై రౌడీషీట్లు ఉన్నాయి. కొత్తగా ఎవరిపై రౌడీషీట్ తెరవలేదు. ఎవరిపైనా రౌడీషీట్ తొలగించలేదు. కొత్తపేట స్టేషన్లో 42 మందిపై రౌడీషీట్లు ఉన్నాయి. కొత్తగా ఒకరిపై రౌడీషీట్ తెరిచారు. సత్ప్రవర్తన, అనారోగ్యం కారణాలతో 13 మందిపై రౌడీషీట్లు తొలగించారు.

నార్త్ జోన్ పరిధిలోని సత్యనారాయణపురం స్టేషన్లో 17 మందిపై రౌడీషీట్లు ఉన్నాయి. కొత్తగా ఎవరిపై రౌడీషీట్ తెరవలేదు. ఎవరిపైనా తొలగించలేదు. పాయకాపురం(నున్న రూరల్) స్టేషన్లో 42 మందిపై రౌడీషీట్లు ఉన్నాయి. కొత్తగా ఎవరిపై రౌడీషీట్ తెరవలేదు. ఇద్దరిపై రౌడీషీట్లు తొలగించారు. అజిత్సింగ్నగర్ స్టేషన్లో 45 మందిపై రౌడీషీట్లు ఉన్నాయి. కొత్తగా ఎవరిపై రౌడీషీట్ తెరవలేదు. ఎవరిపైనా తొలగించలేదు. సౌత్ జోన్ పరిధిలోని గవర్నర్పేట స్టేషన్లో ఏడుగురిపై రౌడీషీట్లు ఉన్నాయి. కొత్తగా ఎవరిపై రౌడీషీట్ తెరవలేదు. ఎవరిపైనా తొలగించలేదు. సూర్యారావుపేట స్టేషన్లో ఐదుగురిపై రౌడీషీట్లు ఉన్నాయి. కొత్తగా ఎవరిపై రౌడీషీట్ తెరవలేదు. ఎవరిపైనా తొలగించలేదు. కృష్ణలంక స్టేషన్లో 47 మందిపై రౌడీషీట్లు ఉన్నాయి. కొత్తగా ఐదుగురిపై రౌడీషీట్లు తెరిచారు. ఇద్దరిపై తొలగించారు.

సెంట్రల్ జోన్ పరిధిలోని మాచవరం పోలీస్ స్టేషన్లో 35 మందిపై రౌడీషీట్లు ఉన్నాయి. కొత్తగా ఎవరిపై రౌడీషీట్ తెరవలేదు. ఆరుగురిపై రౌడీషీట్లు తొలగించారు. పటమట స్టేషన్లో40 మందిపై రౌడీషీట్లు ఉన్నాయి. కొత్తగా ఎవరిపై రౌడీషీట్ తెరవలేదు. కోర్టు ఆదేశాలతో నలుగురిపై, సత్ప్రవర్తన, వయసు రీత్యా నలుగురిపై రౌడీషీట్ తొలగించారు. గుణదల స్టేషన్లో 17 మందిపై రౌడీషీట్లు ఉన్నాయి. కొత్తగా ఎవరిపై తెరవలేదు. ఒకరిపై రౌడీషీట్ తొలగించారు.

అత్యధికంగా భవానీపురంలో..

ఈ ఏడాది జనవరి నుంచి అత్యధికంగా భవానీపురం పోలీస్ స్టేషన్లో 20 మందికి రౌడీషీట్లు తెరవడం చర్చనీయాంశంగా మారింది. కేవలం నాలుగు నెలల్లోనే 20 మందికి పైగా రౌడీషీట్లు తెరవడం ఆశ్చర్యంగా ఉందని పోలీసు అధికారులే వ్యాఖ్యానిస్తున్నారు. ముఖ్యంగా సివిల్ వివాదాల్లో ఫిర్యాదులు వచ్చినవారిపై కూడా రాజకీయ, ఉన్నతాధికారుల ఒత్తిడి మేరకు రౌడీషీట్లు తెరిచినట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు వయసు, అనారోగ్య కారణాలతో కొన్ని స్టేషన్లలో చాలాకాలంగా రౌడీషీట్లు ఉన్నవారిపై తొలగిస్తుండగా... భవానీపురంలో మాత్రం ఇందుకు విరుద్ధంగా 60 ఏళ్లు దాటిన పెరాలసిస్తో బాధపడుతున్న ఒక వృద్ధుడిపై రౌడీషీట్ తెరిచినట్లు తెలిసింది. ఇది నగరంలోని పోలీసు వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. తరచూ నేరాలకు పాల్పడుతూ అలజడులు సృష్టిస్తూ ప్రజాజీవనానికి ఆటంకం కల్గించేవారిపై రౌడీషీట్లు తెరవాల్సి ఉండగా, ప్రజల ప్రాథమిక హక్కులను హరించేవిధంగా రాజకీయ నేతలు, ఉన్నతాధికారుల ఒత్తిళ్ల మేరకు రౌడీషీట్లు తెరవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ప్రజా సమస్యలపై ఉద్యమాలు ఉధృతం

పేదప్రజలకు 550 మందికి ఇంటి పట్టాలు ఇప్పించారన్నారు. ఆ కాలనీలో అవసరమైన మౌలికసదుపాయాలు ప్రభుత్వం కల్పించేవరకు ఉద్యమిస్తామన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు యిస్తామన్న పథకాలు పేదప్రజలకు అందడం లేదన్నారు. రాష్ట్రంలో రేషన్మాఫియా యదేచ్ఛగా సాగుతుందన్నారు. మద్యం దుకాణాలకు లైసెన్సులను యిచ్చి బెల్టుషాపులకు తెరలేపారన్నారు. ప్రతి కార్డుదారుడికి రేషన్ అందించాలని, బెల్టుషాపులను తొలగించాలని మారుతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి హుస్సేన్ మాట్లాడుతు దేశంలో మతాల మధ్య చిచ్చుపెట్టేందుకు మతోన్మాదులు ప్రయత్నం చేస్తున్నారన్నారు. భారత్, పాకిస్తాన్ల మధ్య ఉన్న ఉద్రిక్తలను మతాలకు అంటగట్టేందుకు మతోన్మాదులు ప్రయత్నిస్తున్నారన్నారు. పేదప్రజల పక్షాన సిపిఐ పోరాడుతుందని హుస్సేన్ అన్నారు. మాచర్ల ఏరియా కార్యదర్శి మేకపోతు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతు మండలంలో శాఖా సమావేశాలు నిర్వహిస్తామన్నారు. శాఖా సమావేశాల నందు పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మండల కార్యదర్శి షేక్ సైదా మాట్లాడుతు త్వరలో జరగబోయే రాష్ట్ర మహాసభలకు అందరు పాల్గొనే విధంగా ఏర్పాటులు చేసుకోవాలని అందుకు అవసరమైన ప్రణాళికలను పూర్తి చేసుకోవాలన్నారు. తొలుత కామ్రేడ్ ఆదినారాయణ స్థూపానికి పూలదండ వేసి ఆయనకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సూరె హనుమంతరావు, రెంటచింతల మండల కార్యదర్శి రంగనాయకులు, మహిళాసమైక్య జిల్లా నాయకురాలు నాగమణి, శశిదేవి, సీపీఐ నాయకులు సుభాని, గాలం శ్రీను, ఏఐటియుసి నాయకులు నూనె వెంకటేశ్వర్లు, ఏఐవైఎఫ్ నాయకులు లింగేశ్వరరావు, 50 మంది మహిళలు పాల్గొన్నారు.

ఏపీలో రక్షణ, అంతరిక్ష రంగాల్లో తొలి అడుగు

విశాలాంధ్ర-విజయవాడ: డిఫెన్స్ మరియు స్పేస్ రంగాల్లో అగ్రగామి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ను తీర్చిదిద్దే దిశగా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో కీలక సమావేశం జరిగింది. బుధవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర డిఫెన్స్, ఏరోస్పేస్ హబ్ సలహాదారు జి. సతీష్ రెడ్డి ముఖ్యమంత్రిని కలిసి ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు.

పిల్లల అభివృద్ధికి సమ్మర్ క్యాంప్‌లు : జేసీ గీతాంజలి

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : పిల్లల అభివృద్ధికి, మానసిక వికాసానికి సమ్మర్ క్యాంప్‌లు దోహదం చేస్తాయని కృష్ణా జిల్లా జేసీ గీతాంజలి శర్మ పేర్కొన్నారు. మచిలీపట్నం లోని జిల్లా గ్రంథాలయంలో బుధవారం పిల్లలకు సమ్మర్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ చిన్నారులు వేసవి సెలవుల్లో సమయాన్ని వృధా చేసుకోకుండా, వాటిని సద్వినియోగం చేసుకోవటంతో పాటు పిల్లలు చెడు వ్యసనాల వైపు మర్లకుండా అభివృద్ధి మార్గంలో పయనించేందుకు సమ్మర్ క్యాంప్‌లు దోహదం చేస్తాయన్నారు. మానవతా స్వచ్ఛంద సంస్థ జనరల్ సెక్రటరీ డాక్టర్ హసీమ్ బేగ్, మానవతా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు కిషోర్, ముదిగొండ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

కోర్టు ప్రకటన

In the Court of the III Addl Judicial Magistrate at Vijayawada
O.S.No.859/2022

Between :
Nagavarapu Vani, W/o. Late Ganesh, Age 46, D.No.41-22-23, Ganganamma Temple Road, Krishna Lanka, Vijayawada-13. **- Plaintiff**

And

Tellakula Srinivasa Rao
S/o. Venkateswarlu, Age 50 Years, D.No. 77-157-12, Payakapuram, Sundaraiah Nagar, Rajaka veedi, Vijayawada - 5200015. **- Defendant**

పై నెంబరు దావాయందు ప్రతివాదికి దావా సమన్సు అందజేయు నిమిత్తం **ది. 8-5-2025వ తేదీకి** వాయిదా అయివున్నది. కనుక సదరు వాయిదారోజు **ఉదయం గం. 10.30ని.లకు** పై కోర్టువారి ఎదుట హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొన వలెను. లేనియెడల వరోక్షమున విచారించి తీర్మానించెదరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

(పై కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ : 8-5-2025)

పోలిమేర తాతారావు,
వాది తరపు న్యాయవాది,
సత్యనారాయణపురం, విజయవాడ-11.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు అయిన ట్రూ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ విజయవాడ వారి సూచనలుమేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా, కృష్ణాజిల్లా, నాగాయలంక(మం), తలగడదీవి గ్రామం, డోర్.నెం.2-24 కాపురస్తులు(లేటు) వెంకట్రామయ్య గారి కుమారుడు అజయ్ గారు ది.25-08-2022న దఖలు దస్తావేజు నెం.5329/2022 యస్.ఆర్.ఓ. రేపల్లెగా మండలి శేష కుమారి గారి వద్ద నుండి దఖలు పొంది ఆ తదాది సర్వ హక్కులతో అనుభవించుచున్న ఆస్తిని తనఖాగా వుంచి ఋణం కొరకు నాక్లయింటును సంప్రదించియున్నారు. దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి మండలి వెంకట్రామయ్యగారికి పూర్వార్జితంగా సంక్రమించినదని ఆయన జీవించియున్న కాలంలోనే సదరు ఆస్తికి ఇంటిపన్ను ఆయన కుమారుడైన అజయ్‌గారి పేరుతో నమోదు కాబడి ఆ తదాది ఇంటిపన్ను వగైరా చెల్లించుచూ వున్నారు. కానీ ది.19-07-2021న సదరు మండలి వెంకట్రామయ్యగారు ఇంటిస్టేట్‌గా మరణించిన దరిమిలా ఆయన ముఖ్య వారసులైన భార్య శేషకుమారి మరియు కుమారుడు అజయ్ గార్లకు సంక్రమించి వారిరువురు ఉమ్మడిగా అనుభవించుచున్న ఆస్తికి ఎటువంటి లిఖితపూర్వక దస్తావేజులు లేనందున సదరు శేష కుమారి గారు సదరు ఆస్తిని ఆమె కుమారుడైన అజయ్ గారి పేరుతో పై దఖలు దస్తావేజు ద్వారా చెందజేసి యున్నారు. కానీ సదరు వెంకట్రామయ్యగారి తాలూకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ లేదని తెలియజేసియున్నారు. కావున అట్టి ఆస్తిని సదరు అజయ్‌గారు నాక్లయింటువద్ద తనఖాగా వుంచి ఋణం పొందబోవు చున్నందున ఎవరికైనా షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఏవిధమైన ఆక్షేపణలు, కోర్టు జప్తులు, తనఖాలు, ఇతర అగ్రిమెంట్లు, క్లయిములు వగైరాలు వున్నయెడల ఈ ప్రకటన తేదీ నుండి 7రోజులలోగా నాకు గాని, నాక్లయింటుకు గాని వ్రాతపూర్వకమైన ఆధారములతో తెలియ జేయగలరు. గడువులోగా ఎటువంటి క్లయిములు వగైరా రాని యెడల నిష్పేచి అస్తులుగా భావించి నా క్లయింటు ఋణం మంజూరు చేయుదురని తదుపరి వచ్చు ఎట్టి క్లయిములు షెడ్యూలు ఆస్తులని గాని, నా క్లయింటు హక్కులను గాని బైండ్‌చేయజాలవు.

షెడ్యూలు:కృష్ణాజిల్లా, అవనిగడ్డ సబ్ డి.యిలాకా, నాగాయలంక మండలం, తలగడదీవి గ్రామ డోర్.నెం.1-153రు, అసిస్‌మెంట్ నెం.153గల తలగడ దీవి గ్రామ డి.నెం.533/7రులో చ.గ॥ 336లు స్థలము అందలి ఇల్లు యావద్విశిష్టములకు హద్దులు. **తూర్పు:**మురికి కాలువ హద్దు,**దక్షిణం:**మండలి రాంబాబు గారి స్థలం హద్దు,**పడమర:**పంచాయితీ రోడ్డు హద్దు, **ఉత్తరం:**భోగాది నాగబసవయ్య గారి ఆస్తి హద్దు.

సాంబేలు ఆంజనేయ ప్రసాద్, అడ్వకేట్
AP LAW FIRM, శ్రీ సాయి వెంకట్ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం. FF-2,
ప్రతాప్ హాస్పిటల్ ప్రక్క రోడ్డు,, మహానాడు రోడ్డు,
విజయవాడ. సెల్: 9441249798
విజయవాడ, **తేది: 07-05-2025**

విద్వేషపూరిత మెసేజ్‌లు, ఆడియో, వీడియోలను షేర్ చేస్తే కఠిన చర్యలు : ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : పాకిస్తాన్ పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో ఉద్వేషపూరితమైన సమాచారాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా షేర్ చేసిన, పోస్టు చేసిన ఆడియో, వీడియో మెసేజ్‌ల రూపంలో గ్రూపుల మధ్య ద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యవహరించినటువంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవం జరుగుతుందని జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు తెలిపారు. దేశంలో అలజడులు సృష్టించేలా మెసేజ్‌లు ఫార్వర్డ్ చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవన్నారు. అలా కాకుండా పోలీస్ వారి ఆదేశాలను మీరి అవాస్తవమైన, విద్వేషపూరితమైన మెసేజ్‌లను షేర్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడానికి ఏమాత్రం వెనుకాడమని ఎస్పీ అన్నారు. ఏదైనా మెసేజ్ ఫార్వర్డ్ చేసే ముందు అది వాస్తవమైనదా కాదా నిర్ధారణ చేసుకున్న తర్వాత గ్రూప్‌ల్లో షేర్ చేయాలి. అలా కాకుండా మెసేజ్‌లు ఫార్వర్డ్ చేస్తే దానికి పూర్తి బాధ్యత ఆ గ్రూప్ అడ్మిన్‌లే వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

కోతుల దాడి - ఒకరికి గాయాలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేటలో బుధవారం కోతులు దాడి చేయటంతో ఒక వ్యక్తి తీవ్రగాయాలకు గురయ్యారు. స్థానిక ద్వారకానగర్‌కు చెందిన షేక్ షాబుద్దీన్ ఇంటి వద్ద ఉండగా, ఒక్కసారిగా కోతుల గుంపు దాడి చేసింది. ఈ దాడిలో రెండు కోతులు అతనిపై దాడి చేసి, కరిచాయి. సమీప నివాసప్రాంతాల వారు, షాబుద్దీన్ కుటుంబసభ్యులను కోతులను తరిమి, ఆయనను కాపాడి, వైద్యసేవలకు తరలించారు. శరీరంపై మూడుచోట్ల గాయాలవ్వగా, వైద్యులు చికిత్సనందిస్తున్నారు. గత నెలలో స్థానిక చింతకుంట ప్రాంతంలో కోతుల గుంపు ఒక బాలునిపై దాడి చేసి, తీవ్రగాయాలపాలు చేసిన విషయం పాఠకులకు విధితమే. కోతులను పట్టి, దూరప్రాంతాలకు తరలిస్తామని నాడు అధికారులు, ప్రజాప్రతినిధులు పత్రికాముఖంగా ప్రకటన చేసినా, అమలుకు నోచుకోలేదు. తాజాగా మరో దాడి ఘటన చోటు చేసుకుంది. ఇదే ప్రాంతంలో కొద్దిరోజుల క్రితం మరొకరు కూడా గాయాలపాలై, విజయవాడలో చికిత్స చేయించుకున్నట్లు స్థానికులు తెలిపారు.

ఎంఎస్‌ఎంఈ పార్క్‌కు శంకుస్థాపన

విశాలాంధ్ర-పామర్రు: అయినంపూడిలో రూ.11.26 కోట్లతో నూతన ఎంఎస్‌ఎంఈ పార్క్ నిర్మాణానికి జిల్లా ఇంచార్జ మంత్రి వాసంశెట్టి సుభాష్‌తో కలిసి జిల్లా మంత్రి కొల్లు రవీంద్ర ఎమ్మెల్యే వర్లకుమార్ రాజా శంకుస్థాపన చేశారు. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా కృషితోనే ఈ ఎంఎస్‌ఎంఈ పార్క్ ఏర్పాటు అవుతుందన్నారు. ఈ కార్యక్రమం లో జేసీ గీతాంజలి శర్మ, మండల టిడిపి అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్, తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరిపల్లి గణేష్, జనసేన పార్టీ ఇంచార్జ తాడిశెట్టి నరేష్, మాజీ సర్పంచ్ బొప్పన భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసవాలు ఆరోగ్య కేంద్రంలోనే చేయాలి : డీఎంహెచ్‌ఓ శర్మిస్తా

విశాలాంధ్ర-ఘంటసాల: ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే చేయాలని ఆ విధంగా గర్భిణీలను ప్రోత్సహించాలని డిఎంహెచ్ఓ ఎస్ శర్మిస్తా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. అనితకు బుధవారం సూచించారు. డిహెచ్ఓ మాట్లాడుతూ ఓపి డయేరియా కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెండు బెడ్లను, గర్భిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితి తదితర అంశాలపై పరిశీలన చేసి, రికార్డులు పరిశీలించి సంతృప్తి చెందారు. కార్యక్రమంలో హాస్పిటల్ సిబ్బంది సి హెచ్ ఓ వెంకటేశ్వర్లు సిబ్బంది పాల్గొన్నారు.

అల్లూరి స్ఫూర్తితో సమస్యలపై పోరాడాలి

పరుచూరి రాజేంద్ర బాబు

విశాలాంధ్ర-విజయవాడ: భారత దేశం స్వాతంత్రం కోసం పోరాడి బ్రిటిష్ పాలకులు గడగడలాడించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తితో రాష్ట్రంలో యువజన సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుచూరి రాజేంద్ర బాబు పిలుపునిచ్చారు. బుధవారం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. విజయవాడ హనుమాన్ పేట దాసరి భవన్ ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. సందర్భంగా పరుచూరి రాజేంద్ర బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అందరికీ నైపుణ్యం కలిగిన విద్య మెరుగైన వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన కోసం పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో ఉద్యోగాల కల్పనకు ప్రత్యేక టైంటేబుల్ ఏర్పాటు చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇంతవరకు యువజన శాఖ పై సమీక్ష నిర్వహించకపోవడం సిగ్గుచేటని సమగ్ర యువజన విధానాన్ని అమలు పరచాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన స్కిల్స్ సెన్సెక్స్ సర్వేలో రాష్ట్రవ్యాప్తంగా కోటి యాభై లక్షల మంది నిరుద్యోగులు ఉద్యోగుల కోసం ఎదురుచూస్తున్నారని తేలిందని ప్రముఖ పత్రికల్లో ప్రధానంగా ప్రచురితమైందని రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య విలయతాండవం చేస్తుందని నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. మే 15 నుండి 18 వరకు తిరుపతిలో జరుగుతున్న అఖిల భారత యువజన సమాఖ్య 17 వ జాతీయ మహాసభల్లో దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ రూప కల్పన చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి లంక గోవిందరాజులు, మాజీ నగర అధ్యక్షుడు పొట్టు రమణారావు, నగర సహాయ కార్యదర్శి సింగంశెట్టి మోహన్ ప్రసాద్, గంటా మమత, హరీష్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గంజాయి విక్రేత అరెస్టు

2 కేజీల గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): గంజాయి అమ్మకాలు చేస్తున్న మహిళను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారలు అదుపులోకి తీసుకున్నారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ విజయవాడ వెస్ట్ సర్కిల్ ఎస్.శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గుంటూజిల్లా మంగళగిరి మండలం కేఎల్‌రావు నగర్‌కు చెందిన చదల జ్యోతి(34) అజిత్‌సింగ్‌నగర్ పీ అండ్ టీ కాలనీలో బైక్ పై కూర్చొని గంజాయి అమ్మకాలు చేస్తుంది. పక్కా సమాచారంతో ఎక్సైజ్ అధికారులు దాడులు చేసి ఆమెను అదుపులోకి తీసుకుని, 2కీలోల గంజాయి యాక్టివా బైక్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం జ్యోతిని అరెస్టు చేశారు.

విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారుల తనిఖీలు

రూ. 6,98,500 అపరాధ రుసుం

విశాలాంధ్ర,ఉయ్యూరు : ఉయ్యూరు, పరిసర గ్రామాల్లో విద్యుత్ శాఖ విజిలెన్స్, అపరేషన్ విభాగ అధికారులు బుధవారం విస్తృత తనిఖీలు నిర్వహించి అదనపులోడు వాడుతున్న వారితోపాటు, గృ హేతర అవసరాలకు విద్యుత్ వినియోగిస్తున్న వారికి రూ.6,98,500 అపరాధ రుసుమ విధించారు. డీపీఈ జీఎం బి. విజయకృష్ణ, ఆధ్వర్యంలో డీపీఈ ఈఈ సీహెచ్ వాసు, ఆపరేషన్ ఈఈ డి.కృష్ణనాయక్, 30 మంది అధికారులు, సిబ్బంది 35 బృందాలుగా ఏర్ప డి ఉయ్యూరు, గండిగుంట, ఎగినపాడు, నాగన్నగూడెం, ఆనందపురం, మూర్తిరాజుపా లెంలో విస్తృతంగా తనిఖీలుచేసి అనుమతించిన కేటగిరీకి బదులు ఇతర కేటగిరీలో వి ద్యుత్ వాడుతున్న ఇద్దరికి రూ.6,500, అనుమతించిన లోడుకంటే అదనముగా విద్యుత్ వాడుతున్న 207 మందికి రూ.6,92,000 కలిపి రూ.6,98,500 అపరాధ రుసుము విధించినట్టు కృష్ణనాయక్ తెలిపారు. విద్యుత్ సర్వీసుల తనిఖీలు భారత విద్యుత్ చట్టములకు లోబడి ఉంటాయని, మీటరుకు సీలు లేకుండా ఉండుట, ఉద్దేశపూర్వకంగా తొలగించుట, గాట్లుపెట్టుట వంటివి విద్యుత్ చౌర్యంగా నిర్ధారించి కేసులు నమోదుచేస్తామన్నారు. మొదటిసారి తప్పిదానికి కాంపౌం డింగ్ పద్ధతిలో అపరాధ రుసుము విధిస్తామని, రెండవ సారి తప్పిదానికి అరెస్టుచే సి రిమాండ్కు పంపి కఠినంగా వ్యవహరిస్తారని తెలిపారు. డీపై ఈఈలు జి.హేమకు మార్, పి.శివనాగేశ్వరరావు, ఎన్. సుబ్రమణ్యేశ్వరరావు, పి. శ్రీనివాసులు, ఉయ్యూరు టౌన్ ఏఈఈ బసవశాస్త్రులు డివిజన్లో ఇతర సెక్షన్ల ఏఈఈలు పాల్గొన్నారు.

విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు : డీసీపీ సరిత

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు అని అడ్మిన్ డీసీపీ కేజీవీ సరిత అన్నారు. బుధవారం విజయవాడ ఇన్‌ఛార్జ్ పోలీస్ కమిషనర్ శ్రీ సర్వశ్రేష్ట త్రిపాటి ఆదేశాల మేరకు కమిషరేట్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి డీసీపీ సరితా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన్యం వీరుడు భారత స్వాతంత్రం కోసం పోరాడిన యోధుడని, మన్యం ప్రజల హక్కుల కోసం 27ఏళ్ల చిన్న వయస్సులోనే ప్రాణ త్యాగం చేశారన్నారు. అల్లూరి చూపిన ధైర్యం, దేశ భక్తి, ప్రజల కోసం పోరాడేతత్వం ఈ తరం యువతకు ఎంతో అవసరమన్నారు. పోలీసు వ్యవస్థలో పనిచేసే ప్రతి ఒక్కరూ అల్లూరి సేవా తత్వాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించి, వారి హక్కులను కాపాడే విధంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు, సీఐలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్ని ఘన నివాళి అర్పించారు.

కోటిరెడ్డి కుటుంబానికి ఎంపీ వైవి సుబ్బారెడ్డి పరామర్శ

విశాలాంధ్ర-కూచిపూడి : పామర్రులో ఇటివల మరణించిన మాజీ ఎంపీటీసీ ఏరువ కోటిరెడ్డి కుటుంబాన్ని రాజ్యసభ సభ్యుడు వైవి సుబ్బారెడ్డి పరామర్శించారు. బుధవారం పామర్రు విచ్చేసిన వైవి సుబ్బారెడ్డి, మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్రఅధికార ప్రతినిధి కైలే అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం అవుతున్నా ఎటువంటి హామీలు అమలు చేయకుండా.. మాయమాటలు చెప్తూ కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ ఏరువ కోటిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అమెరికాకు ఆంధ్ర మామిడి

విశాలాంధ్ర-విస్సన్నపేట : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాగవుతున్న మామిడికాయలను ఇక్కడి రైతులు అమెరికాకు ఎగుమతి చేస్తున్నారు. విస్సన్నపేట మండలం తెల్లదేవరపల్లి గ్రామానికి చెందిన కొందరు అమెరికాలోని కాలిఫోర్నియాలో స్థిరపడ్డారు. మన ప్రాంతంలో సాగులో ఉన్న మామిడిని తమ ప్రాంతానికి రప్పించేందుకు ప్రయత్నాలు చేశారు. అక్కడే స్థిరపడిన మరికొందరు తెలుగువారు వారి ప్రయత్నంలో జతకలిశారు. విస్సన్నపేటలో మామిడిని వివిధ రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్న తమ గ్రామానికే చెందిన రాయల కృష్ణయ్య(కిట్టు) అనే రైతును సంప్రదించగా, ఆయన అక్కడికి ఎగుమతి చేసేందుకు ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం సుమారు రెండు టన్నుల మామిడిని అమెరికా పంపేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆయన వివరించారు.

విదేశాలకు ఎగుమతి చేసేందుకు అనువైన ప్రాసెసింగ్ మన రాష్ట్రంలో లేకపోవటంతో బెంగుళూరు తరలించి, అక్కడ ప్రాసెసింగ్ అనంతరం అమెరికాకు తరలించనున్నట్లు ఆయన వివరించారు. రాష్ట్రంలో అధికస్థాయిలో మామిడి ఎగుమతులు జరిగే నున్న మార్కెట్‌ను మించి, గతం నుంచి విస్సన్నపేటలో ఎగుమతులు సాగుతున్నా, ఇక్కడి రైతులకు అవసరమైన స్థాయిలో ప్రభుత్వం సదుపాయాలు సమకూర్చలేదు. రాజధాని అభివృద్ధిలో భాగంగా నున్న మార్కెట్‌ను తరలించేందుకు రాష్ట్రప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అదే స్థాయిలో ఎగుమతులు సాగే అవకాశాలు ఉన్న విస్సన్నపేట ప్రాంతానికి దీన్ని తరలించి, ఇక్కడ మామిడి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు ద్వారా మామిడికి మహర్దశ చేకూరే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అలెంకో సేవలు మరువలేనివి : ఎంపీ కేశినేని

విశాలాంధ్ర-నందిగామ : దివ్యాంగులకు అలెంకో సంస్థ అందిస్తున్న సేవలు మరువలేనివని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. బుధవారం నందిగామ కెవిఆర్ కాలేజ్‌లో ఏర్పాటుచేసిన దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యతో కలిసి పాల్గొని దివ్యాంగులకు ట్రై సైకిళ్ల విత్ బ్యాటరీ, ట్రై సైకిల్లు, వీల్ చైర్లు 167 మందికి అందజేశారు. వారు మాట్లాడుతూ దివ్యాంగులకు సీఎం నారా చంద్రబాబునాయుడు రూ.6 వేలు పింఛన్ ఇచ్చి ఆదుకుంటున్నారన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ రైతాంగ సోదరుల తరఫున తంగిరాల సౌమ్య చిన్ని కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ తంబళ్లపల్లి రమాదేవి, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, పీసీ చైర్మన్ కోటా వీరబాబు, కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి బాబు, గుడివాడ టిడిపి నియోజకవర్గ పరిశీలకులు యలగాల నూకానమ్మ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే బీసీల అభివృద్ధి

విశాలాంధ్ర-నందిగామ:- టీడీపీ బీసీల అభ్యున్నతికి ఏర్పడిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కార్యదర్శి అల్లడి కోటేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు పాత్రికేయుల సమావేశంలో స్థానిక బీసీ నేతలతో కలిసి మాట్లాడుతూ ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం బీసీల కొరకు ఒక్క కార్యక్రమం కూడా చేపట్టలేదని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి మనబోతుల శ్రీరామ్,నందిగామ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వీరాస్వామిన్, నందిగామ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు పొదిలి విజయకృష్ణ, టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ, పట్టణ బీసీ మహిళా నాయకురాలు యరగాని కోటేశ్వరమ్మ, కత్తురోజు శ్రీనివాసచారి పాల్గొన్నారు.

సౌర ఫలకాలతో సబ్సిడీ

విశాలాంధ్ర-పమిడిముక్కల : ప్రతి గృహస్థులు ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకం వినియోగించుకోవాలని దానితో సబ్సిడీ పొందవచ్చని మండల ప్రత్యేకాధికారి ఎం.ఎస్.రాణి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పి.ఎం.సూర్య ఘర్ పథకంపై కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఈ మండల విద్యుత్ ఎ.ఇ.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ పథకానికి డాక్యుమెంటే షన్ సరళీకృత చేశారని దరఖాస్తుదారులు ఆరు నెలల యావరేజ్ విద్యుత్ బిల్లులు, ఇంటి పన్ను రశీదు పాన్‌కార్డు ఆధార్ కార్డు ఇవ్వాలని, నెట్ మీటర్ బిగించిన నెల రోజుల వ్యవధిలో సబ్సిడీ లబ్ధిదారులకు ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ వెంకటేశ్వర రావు ఎపిఎం వెంకటేశ్వర్లు కార్యదర్శులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గన్నవరం : దేశంలో యువతకు ప్రతి సంవత్సరం రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామని మోదీ హామీని నిలబెట్టుకోవాలని సీపీఐ గన్నవరం నియోజకవర్గ కార్యదర్శి పెద్ద వాసుదేవరావు అన్నారు. బుధవారం గన్నవరం సీపీఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ జాతీయ మహాసభల గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పాలనలో దేశాన్ని వెట్టి చాకిరి వ్యవస్థ వైపుకు తీసుకు వెళుతుందని విమర్శించారు. ఈ నెల 15 నుండి 18 వరకు తిరుపతిలో జరిగే ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కట్టవరపు విజయరావు, నూతక్కి మోహన్ రావు,ధీరజ్ లోకేష్, చరణ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

కోటప్రోలు కుటుంబానికి వైసీపీ నాయకుల పరామర్శ

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన చిన గొన్నూరు గ్రామానికి చెందిన కోటప్రోలు రామాంజనేయులు, సీతామహాలక్ష్మి కుటుంబ సభ్యులను కైకలూరు నియోజకవర్గానికి చెందిన వైసీపీ నాయకులు చిన్నగొన్నూరు లోని వారి స్వగ్రామానికి వెళ్లి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఒకే కుటుంబంలో ఇద్దరు వ్యక్తులు మరణించడం చాలా బాధాకరమని వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదినేపల్లి మండల ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, సాక్షి సాయిబాబు, రంగశెట్టి కొండా, దివి సతీష్ వెంకటేశ్వరరావు, సుబ్బయ్య, ఆంజనేయులు, రామ్మోహన్ మరియు చిన్న గొన్నూరు గ్రామానికి చెందిన బాబురావు, అర్జున్ రావు, రమణ తదితర నాయకులు పాల్గొన్నారు.

కోసూరులో అల్లూరి వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర, కూచిపూడి : మొవ్వ మండలం కోసూరు గ్రామంలో ఆంగ్లేయుల పాలిట సింహ స్వప్నంగా నిలిచి స్వాతంత్ర్య పోరాటానికి ఊపిరి పోసినమన్యం వీరుడైన అల్లూరి సీతారామరాజు 101వవర్ధంతి వేడుకలను క్షత్రియ సంఘం అధ్వర్యంలో గ్రామస్తులుబుధవారం నిర్వహించారు. బస్టాండ్ సెంటర్లోని అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ చిందావీర వెంకట నాగేశ్వరరాజు(బుజ్జి), మహాళి నాగరాజు, సీపీఐ పామర్రు నియోజకవర్గ సహాయ కార్యదర్శి కోసూరు వెంకట అప్పారావు, అబ్దుల్ సలాం, పి గంగరాజు, బి.శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు పెదముత్తేవిలోని అల్లూరి విగ్రహానికి ఆ గ్రామ క్షత్రియ సంఘం తరపున యువకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రైస్‌కార్డుల మార్పులకు మొరాయించిన సర్వర్లు

విశాలాంధ్ర-కూచిపూడి : కొత్తగా రేషన్‌కార్డులు అందజేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ చేసిన ప్రకటనలను ప్రసారమాధ్యమాల ద్వారా తెలుసుకున్న అర్జీదారులు వెళ్లి దరఖాస్తు చేసుకోవడానికి ప్రయత్నించగా మొరాయించిన సర్వర్లతో ఇబ్బందులు పడి నిరీక్షించి తిరిగి వెళ్లినట్లు సచివాలయ సిబ్బంది సమాచారం. వారిని గురువారం వచ్చి దరఖాస్తు చేసుకోవాలని కోరునట్లు సిబ్బందికి తెలిపారు.

'సింధూర్'తో భారత్ సత్తా ప్రపంచానికి తెలిసింది : ఎమ్మెల్యే రాము

విశాలాంధ్ర-గుడివాడ : ఆపరేషన్ సిందూర్ విజయంతో భారత సత్తా ఏంటో ప్రపంచానికి మరోసారి తెలిసిందని, ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కాగిత కృష్ణ ప్రసాద్‌లు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కాగిత కృష్ణప్రసాద్‌లు మీడియాలో వచ్చిన కథనాలను చూచి ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి పట్టణాధ్యక్షుడు దింట్యాల రాంబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవి, నాయకులు చేకూరు జగన్మోహన్రావు, అందుగుల యేసుపాదం పాల్గొన్నారు.

పర్యాటకుల కోసం ఇళ్ల పరిశీలన

విశాలాంధ్ర-కూచిపూడి : కూచిపూడిని సందర్శించేందుకు విచ్చేసి పర్యాటకులు బసచేయటకోసం, పేయింగ్ గెస్ట్‌గా ఉండటానికి బుధవారం సాయంత్రం జిల్లాపర్యాటకశాఖ అధికారులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు కూచిపూడిలోని ఇళ్లను పరిశీలించి నివేదిక రూపొందించి కలెక్టర్ డీకే బాలాజీకి పంపారు. తొలుత పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కూచిపూడి శ్రీ సిద్దేంద్రయోగి నాట్య కళా పీఠం భవనంపై గతంలోపర్యాటకశాఖ ఆధ్వర్యంలో నిర్మించిన భవనంలో గ్రామ, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండవీటి వెంకటరమణ విజయలక్ష్మి అమర బాలేశ్వరరావు దంపతులు, పర్యాటక శాఖ ఆర్డి అండ్ ఈ డి ప్రసన్నలక్ష్మి, సి ఎం ఓ పద్మారాణి రాణి, కృష్ణాజిల్లా డి టి ఒ జి రామ్ లక్ష్మణ్, ఎన్టీఆర్ జిల్లా డిటిఓ శ్రీ శిల్ప, ఎంపిడిఓ జి విమాదేవి, తహసీల్దార్ కే మస్తాన్, ఈ ఓ పి ఆర్ డి ఎమ్మెస్ కే పరమాత్మ, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలకు విరాళం

విశాలాంధ్ర-గంపలగూడెం : వినగడప టీడీపీ సీనియర్ నాయకులు మాజీ మండల పరిషత్ అధ్యక్షులు కోటగిరి. శ్రీనువాసరావు (శ్రీను బాబు) బుధవారం సీసీ కెమెరాల కోసం రూ. లక్షను స్థానిక ఎస్.ఐ. ఎస్.శ్రీనివాసరావుకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, మండపు కనకరావు గడు బోతుల శివ, పదిలం సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

వార్డులను పరిశీలించిన ఛైర్‌పర్సన్

విశాలాంధ్ర-తెనాలి : పురపాలక సంఘంలోని 25వ వార్డు పినపాడు ఐలాండ్ పార్కును బుధవారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, కమిషనర్ బండి శేషన్న పరిశీలించారు. పార్కులో చేయవలసిన పనులను గురించి ఇంజనీరింగ్ వారికి తగు సూచనలు జారీ చేశారు. అనంతరం 23,24వ వార్డులలో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఇంజనీరింగ్, శానిటేషన్ సిబ్బందికి తగు సూచనలు, సలహాలను ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ ఇంజనీర్ ఆకుల శ్రీనివాసరావు, అసిస్టెంట్ ఇంజనీర్ సునీల్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ జి.ప్రసాద్, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి స్వామి వారి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర-తాడికొండ : శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 8వ తేదీ నుంచి 13వ తేదీ వరకు జరుగుతాయని దేవాలయ కార్యనిర్వాహణాధికారి జిడుగు వెంకటనారాయణ బుధవారం తెలిపారు. 8న అంకురార్పణ, ధ్వజారోహణము, 9న హనుమద్వాహన ఉత్సవము, 10న పొన్న వాహనం ఉత్సవము, 11న గజవాహన ఉత్సవము, శ్రీవారి కల్యాణం, 12న గరుడ వాహనం ఉత్సవం, దివ్య రథోత్సవం, 13న అస్వవాహన ఉత్సవము జరుగుతాయన్నారు. అలాగే 22న హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు జరుగుతాయని తెలిపారు. భక్తులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సమ్మె నోటీస్ అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్డీఏ కూటమి అలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 20వ తేదీ సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తాడేపల్లి ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు తెలిపారు. బుధవారం తాడేపల్లి పట్టణంలోని సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రకాష్ నగర్ డ్రైవర్ కాలనీలో గల ఆరోగ్య కేంద్రం, కుంచనపల్లిలోని ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లకు ఆశా కార్యకర్తలు సమ్మె నోటీసులు అందజేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్‌తో పాటు తమ క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, రేణుక, శ్యామల పాల్గొన్నారు.

అప్రమత్తతో తప్పిన పెనుప్రమాదం

విశాలాంధ్ర-పొన్నూరు : జడ్పీ పాఠశాలలో బుధవారం పురపాలక సంఘం, అలింకో సంయుక్త ఆధ్వర్యంలో దివ్యాంగులు, వయోవృద్ధులకు సహాయ ఉపకరణాలకై ఎంపిక శిబిరం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్ బాబు అధ్యక్షత వహిం చారు. శిబిరం అనంతరం పురపాలక సంఘం వారు ఏర్పాటు చేసిన భోజనాలు జరుగుతుండగా ఒక్కసారిగా మబ్బులు కమ్మి ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది. వర్షం ధాటికి పక్కనే ఉన్న చెట్టుకొమ్మ విరిగి టెంటుపై పడింది. అప్పటికే దివ్యాంగులను, వయో వృద్ధులను సిబ్బంది పాఠశాల భవనంలోకి తరలించారు. వర్షం బీభత్సానికి ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో సిబ్బంది ఊపిరిపీల్చుకున్నారు.

త్వరలో అన్నదాత సుఖీభవ

విశాలాంధ్ర-కాకుమాను : త్వరలో అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రభుత్వం అమలు చేయనుందని మండల వ్యవసాయ శాఖ అధికారిని కె.కిరణ్మయి బుధవారం తెలిపారు. రైతు సేవ కేంద్రాల్లో పట్టాదారు పాసు పుస్తకం, 1బి, అడంగల్, ఆధార్ జిరాక్స్ కాపీలను అందజేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.

మోదీ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి: సీపీఐ

విశాలాంధ్ర-మంగళగిరి : కేంద్రం లోని మోదీ ప్రభుత్వం అవలం బిస్తున్న కార్మిక వ్యతిరేక విధానా లను ప్రతిఘటించాలని సీపీఐ పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్ అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను పురస్కరించుకొని బుధవారం మంగళగిరి పట్టణంలోని పాత మంగళగిరి నందం సుబ్బారావు చౌక్ వద్ద జెండాను అన్నవరపు ప్రభా కర్ ఆవిష్కరించారు. చౌక వద్ద ఉన్న స్థూపానికి ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లల మర్రి నాగేశ్వరరావు పూలమాలలు వేశారు. పదో వార్డులో పార్టీ పతాకాన్ని సీపీఐ మాజీ కౌన్సిలర్ పతేపరపు వెంకట శివప్రసాద్ ఆవిష్కరించారు. మెయిన్ బజార్‌లోని పార్టీ పతాకాన్ని మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నందం బ్రహ్మేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నందం బ్రహ్మేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ పతేపరపు వెంకట శివప్రసాద్, రాచకొండ శివలు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను ఆయా రాష్ట్రాలలో అమలు చేయాలని ఒత్తిడి తీసుకురావడం కార్మికులను అణచివేతకు గురిచేయడమేనని అన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లు అమలు జరిగితే కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ సంపదను కార్మిక శ్రమను దోపిడీ చేసి పెట్టుబడుదారులకు దోచిపెడుతున్న మోదీ కార్మిక వర్గాన్ని పూర్తిగా అణిచివేతకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. దేశంలో రోజు రోజుకీ నిరుద్యోగుల సంఖ్య పెరుగుతుందని, నిత్యవసర సరుకులు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. మోదీ ప్రజావ్యతిరేక పాలనపై తిరుగుబాటు చేయాలని వారు అన్నారు. ఈ నెల 20న దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెలో పార్టీ నాయకులు, కార్మిక సంఘాలు, కర్షకులు, ప్రజాతంత్ర వాదులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీపీఐ నాయకులు నందం హరికృష్ణ, వాసు, దోనేపూడి పద్మ, మునగాల కమల, బిట్రా నరసిం హస్వామి, కాటాబత్తుల శ్రీనివాసరావు, దోనెపూడి సూరిబాబు, గంజి శ్రీనివాస రావు, ఎస్‌కే మస్తాన్, పదో వార్డు సీపీఐ శాఖ కార్యదర్శి బాపనపల్లి శ్రీని వాసరావు, బాపనపల్లి అంజిబాబు, బాపనపల్లి వెంకటేశ్వర రావు, చాదరాశి పల్లి భాస్కరరావు, బాపనపల్లి వెంక టేశ్వ రరావు, తిరుమలశెట్టి శేషు పాల్గొన్నారు.

ఠాగూర్, అల్లూరికి నివాళి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థలో రవీంద్రనాథ్ ఠాగూర్, అల్లూరి సీతారామరాజు వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వారి చిత్రపటాలకు సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతదేశానికి జాతీయ గీతాన్ని అందించిన కవి రవీంద్రనాథ్ ఠాగూర్ అని, ఈయన గీతాంజలి కావ్యానికి సాహిత్యంలో నోబెల్ బహుమతి అందుకున్నారని చెప్పారు. నోబెల్ బహుమతి అందుకున్న మొట్టమొదటి ఆసియా వాసిగా గుర్తింపు పొందారని కొనియాడారు. అదేవిధంగా భారత స్వాతంత్ర్య చరిత్రలో అల్లూరి సీతారామరాజు జరిపిన సాయుధ పోరాటం ఒక ప్రత్యేక అధ్యాయంగా నిలుస్తుందన్నారు. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి దాని కోసం తన ప్రాణాలర్పించిన యోధుడు అల్లూరి అని కొనియా డారు. వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా 9వ రోజు మొత్తం 43 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరికి స్పోకెన్ ఇంగ్లీష్, జీకే, స్టోరీ రీడింగ్, స్టోరీ టెల్లింగ్, ఇన్ డోర్ గేమ్స్, డ్రామా, మోనో యాక్షన్ తదితర అంశాలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపగ్రంథపాలకులు కె.ర్యూనీ లక్ష్మీ, సీనియర్ అసిస్టెంట్ ఎం.సీతారామయ్య, లైబ్రేరియన్స్ కె.చిన్న పరెడ్డి, ఎన్.నాగిరెడ్డి, టి.విజయ్ కుమార్, కోటేశ్వరి, శాంతి బాయి, అచ్చమ్మ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాలకుల దోపిడీపై పోరాడటమే అల్లూరికి ఘనమైన నివాళి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : నేడు దేశంలో పాలకుల దోపిడిపై అవిశ్రాంత పోరాటం చేయడమే అల్లూరి సీతారామరాజుకు ఘనమైన నివాళి అని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు అన్నారు. గుంటూరులోని నాజ్ సెంటర్‌లో ఉన్న అల్లూరి విగ్రహానికి అవగాహన ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ 100 సంవత్సరాల క్రితం మే 7, 1924న బ్రిటీష్ సైనికులు అల్లూరి సీతారామరాజును వేటాడి కాల్చి చంపారన్నారు. బ్రిటీష్ దోపిడికి వ్యతిరేకంగా గిరిజనులను ఐక్యం చేసి స్వాతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించారని, స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న గిరిజనుల జీవితంలో పెద్ద మార్పు రాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. అల్లూరి ఆశయ సాధన కోసం ఐక్య ఉద్యమాలు చేయాలన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ఆనాటి బ్రిటిష్ పాలనలో జరిగిన దోపిడీ కన్నా 100 రెట్లు దోపిడి నేడు కొనసాగుతుందని, సహజ వనరులను, అటవీ సంపదను నేటి పాలకవర్గాల ప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. దోపిడీ లేని సమాజ కల్పన కోసం కృషి చేయడమే అల్లూరి సీతారామరాజుకు నిజమైన నివాళి అన్నారు. అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, ఉద్యమించి, ప్రాణాలర్పించిన యోధుడు అల్లూరి అని కొనియాడారు. అచ్యుత ఇందుశేఖర్, మురళీ కృష్ణ, కృష్ణారావు, చంద్రయ్య, వెంకటరత్నం పాల్గొన్నారు.

కేఎల్‌యూకు జీఎస్‌డీసీ అక్రిడిటేషన్ గుర్తింపు

విశాలాంధ్ర-తాడేపల్లి : కెఎల్ డీమ్డ్ వర్సిటీకి గ్లోబల్ స్కిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్(జీఎస్‌డీసీ) అక్రిడిటేషన్ గుర్తింపును ఇచ్చినట్లు వర్సిటీ కేఎల్‌యూ స్కిల్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్ బుధవారం తెలిపారు. కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ మరో ముఖ్యమైన మైలురాయిని సాధించిందని తెలియజేశారు. దీంతో వర్సిటీలోని ఆచార్యులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇది నైపుణ్యం ఆధారిత విద్యా ప్రామాణికతకు నిదర్శనమన్నారు. దీనిలో భాగంగా అమెరికా, స్విట్జర్లాండ్, సింగపూర్‌లలో ఉన్న గ్లోబల్ స్కిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్(జీఎస్‌డీసీ) ద్వారా గుర్తింపు పొందిందన్నారు. తమ వర్సిటీ గ్లోబల్ స్కిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్(జీఎస్‌డీసీ) అధీకృత విద్యా భాగస్వామిగా కూడా గుర్తించిందన్నారు. గ్లోబల్ స్కిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్(జీఎస్‌డీసీ) అనేది యుఎస్ఏ, స్విట్జర్లాండ్, సింగపూర్‌లలో ఉన్న ఒక సర్టిఫికేషన్, అక్రిడిటేషన్ సంస్థ. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, బ్లాక్‌చెయిన్, డెవ్ఆప్స్, డెవసెక్ఆప్స్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా సైన్స్, ఎజైల్, స్క్రమ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్(ఐఓటీ), సైబర్ సెక్యూరిటీ వంటి విభాగాలు గ్లోబల్ స్కిల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్(జీఎస్‌డీసీ) అందించే సర్టిఫికేషన్ డొమైన్‌లలో ఉన్నాయన్నారు. ఈ అక్రిడిటేషన్ భాగస్వామ్యం ఇప్పటికే అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ ఇన్‌చార్జ్ వైస్ చాన్సులర్ డాక్టర్ కె.రాజశేఖరరావు, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, స్కిల్ డెవలప్‌మెంట్, స్టూడెంట్ ప్రోగ్రెషన్ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్ పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-పెదకాకాని : వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలజికల్ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న 10ఏ బాలికల బెటాలియన్ వార్షిక శిక్షణ శిబిరంలో మంగళగిరి అగ్నిమాపక అధికారి వై.వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఎన్‌సీసీ క్యాడెట్లకు అగ్నిప్రమాదాలు సంభవించిన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రాణాలు కాపాడుకునే పద్ధతులపై అవగాహన కల్పించారు. ఎన్‌సీసీ క్యాడెట్లకు అగ్నిమాపక పరికరాలు ఏవిధంగా వినియోగిస్తారో ప్రత్యక్షంగా ప్రదర్శించి వివరించారు. గృహాలలో గ్యాస్ సిలిండర్ లీకై మంటలు వ్యాప్తిస్తే ఏవిధంగా అదుపు చేయాలో చేసి చూపారు. అగ్నిప్రమాదాల సమయంలో అందుబాటులో ఉన్న పరికరాలను ఏవిధంగా వినియోగించి మంటలు అదుపు చేయవచ్చో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి మేజర్ అవినాష్ సట్వాల్, వీవీఐటీయూ ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ ఎ.శ్రీవాణి, సిబ్బంది పాల్గొన్నారు.

విజయ కీలాద్రిపై తిరునక్షత్ర మహోత్సవం

విశాలాంధ్ర-తాడేపల్లి : త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి మంగళశాసనాలతో బుధవారం సీతానగరం జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆశ్రమంలో ఉభయ వేదాంత ప్రవర్తకాచార్యులు శ్రీ మాన్ తూపురాణి ఉడయవర్లు స్వామి వారి తిరునక్షత్ర మహోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఈ మహోత్సవాన్ని పురస్కరించుకొని, వైదికంగా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించిన భాగవతోత్తములకు పురస్కార సమర్పణ మహోత్సవాన్ని ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ఈ సంవత్సరం పురస్కార గ్రహీత కిడాంబి వేంకటాచార్య స్వామి వారికి పరమహంస పరివ్రాజకులు త్రిదండి అహోబిల రామానుజ జీయర్ స్వామి వారు త్రిదండి అష్టాక్షర రామానుజ జీయర్ స్వామి వారు ఇరువురు ఉడయవర్లు దేశిక పురస్కారాన్ని సమర్పించారు. భాగవతోత్తములు, పెద్దలు, జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిర్వాహకులు పురాణం వెంకటాచార్యులు, రఘునాథచార్య స్వామి, భగవద్ బంధువులు పాల్గొన్నారు.

9వ రోజుకు వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లో ఉన్న మహిళా బాలల గ్రంథాలయం నందు 9వ రోజు వేసవి విజ్ఞాన శిబిరం కొనసాగిందని ఆ గ్రంథాలయ అధికారులు బి.శకుంతల, పి.సత్య శిరీషలు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం కలరింగ్, పేపర్ క్రాఫ్ట్, పుస్తక పఠనం, సొంతగా కథలు చెప్పడం, జీకె, తెలుగు పద్యాలను విద్యార్థినీ, విద్యార్థులచే చెప్పించారు. ఈ శిబిరానికి 28 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. 31 రోజులు పాటు వేసవి విజ్ఞాన శిబిరం కొనసాగుతుందని వారు వెల్లడించారు.

నేడు ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సహస్ర లింగేశ్వరస్వామి, శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో ఈ నెల 8వ తేదీ గురువారం ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్ తెలిపారు. పట్టణంలోని శ్రీ సహస్ర లింగేశ్వరస్వామి, శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో బుధవారం ఆయన మాట్లాడారు. పొన్నూరుకు చెందిన దాతలు తాడేపల్లి సత్యమూర్తి దంపతులు ఈ ధ్వజస్తంభాన్ని ఆలయానికి బహూకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పాల్గొంటారని పేర్కొన్నారు. ఉదయం 7.02 గంటలకు ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుందన్నారు.

విశాలాంధ్ర

కాలనీ వాసులకు అండగా ఉంటా: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-నరసరావుపేట: ఎస్సీ కాలనీవాసులు నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబును కలిశారు. వారి సమస్యను వినతి పత్రాల ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా పేదలకు ఇంటి స్థలం అందిస్తామని, అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై అవగాహన పెంచుకోవాలి

విశాలాంధ్ర-దాచేపల్లి : పొలాల్లో భూసార పరీక్షలపై అవగాహన పెంచుకోవాలని ఏఈ పాపకుమారి రైతులను కోరారు. బుధవారం గామాలపాడులో మట్టి నమూనా సేకరణలో భాగంగా వాటి పరీక్షల ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ ఖరీఫ్ సీజన్లో 840 మట్టి నమూనాలను సేకరించాలని ప్రభుత్వం నిర్దేశించినట్లు చెప్పారు. 15 రైతు సేవా కేంద్రాల నుంచి వాటిని సేకరిస్తామని తెలిపారు. వ్యవసాయ శాఖ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు హజ్ యాత్రికులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - దాచేపల్లి : గురజాల నియోజకవర్గంలోని దాచేపల్లి, మాచవరం మండలాల నుంచి ముగ్గురు దంపతులు హజ్ యాత్రకు వెళ్తున్నారు. ఆ యాత్రికులకు రూ.లక్ష చొప్పున స్థానిక ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు గురువారం అందజేయనున్నారు. దీనిలో భాగంగానే విజయ భాస్కర కల్యాణ మండపంలో ఏర్పాటు చేసే సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ జనాబ్ హసన్ బాషా, రాష్ట్ర మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహమ్మద్ హాజరవుతారు. కూటమి శ్రేణులు, ముస్లిం సోదరులు హాజరుకావాలని పార్టీ నేతలు ఒక ప్రకటనలో తెలిపారు.

వైభవంగా బ్రహ్మంగారి ఆరాధన

విశాలాంధ్ర- సత్తెనపల్లి: కలియుగ ప్రత్యక్ష దైవం భూత భవిష్యత్ వర్తమానం లో జరిగిన జరగనున్న అనేక విషయాలను భక్తులకు బోధించిన కాలజ్ఞాన కర్త వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన బుధవారం ఆశ్రమం లో వైభవంగా నిర్వహించారు. శ్రీసనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో కొలువైన్న గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి ఉత్సవ మూర్తి తో జీవ సమాధి పూజను లక్ష మల్లెలతో నిర్వహించారు. ఆశ్రమం ధర్మకర్త మఠాధిపతి లలితాంబ మాతాజీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకొన్నారు.

నీటి కుంటలో పడి మహిళ మృతి

విశాలాంధ్ర - దాచేపల్లి : నడికుడిలోని పంట పొలాల్లో ఉన్న నీటి కుంటలో ప్రమాదవశాత్తు పడి ఓ మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాలిలా ఉన్నాయి. దాచేపల్లికి చెందిన హరిదాసు ధనలక్ష్మి (34) తన భర్త చనిపోవడంతో తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. ఈ నేపధ్యంలో అనారోగ్య కారణాలతో మతి స్థిమితం కోల్పోయింది. ఈ క్రమంలో ఇటీవల ఇంటి నుంచి వెళ్ళిపోయింది. దాంతో కుటుంబ సభ్యులు ఆమె కోసం వెతుకుతున్నారు. కుంటలో పడి చనిపోయి ఉన్న మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. మృతదేహాన్ని బయటకు తీసి పంచనామా నిమిత్తం గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పాపారావు చెప్పారు.

పట్టణ మెయిన్ రోడ్డు విస్తరణ: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాల రీత్యా వినుకొండ పట్టణం ప్రధాన రహదారిని 35 నుంచి 70 అడుగులకు విస్తరిస్తున్నట్లు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. ప్రణాళికలు కూడా కొలిక్కి వచ్చాయని, ప్రజలు, వ్యాపారులు అంతా కూడా అందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వినుకొండ పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను జీవీ, జీడీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్తూపం సెంటర్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు చేపట్టాల్సిన చర్యలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. వినుకొండలో రోజు రోజుకీ ట్రాఫిక్ పెరుగుతూ ఉందని, పిల్లల చదువులు, ఉద్యోగాలు, ఉపాధి, వ్యాపారాల కోసం పట్టణానికి వచ్చేవారి సంఖ్య రెట్టింపు అవుతోందని, ఇక్కడ ఉండే కుటుంబాల సంఖ్య కూడా పెరుగుతోందన్నారు. ఎంపీడీవో కార్యాలయం వైపు రోడ్డును 35 నుంచి 70 అడుగుల రోడ్డుగా విస్తరిస్తున్నామని చెప్పారు. మండల కార్యాలయం ఎదురుగా ఉన్న కాంప్లెక్స్లో పైరుములు ఎంతో కాలంగా ఖాళీగా ఉన్నాయని, వాటిని తొలగించాలన్న నిర్ణయానికి అందరు సహకరించాలని కోరారు. దొంగతనాలు, రౌడీయిజం వంటి సమస్యల అదుపు కోసం అవసరమైన చోట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. జీడీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ విభాగాల సమన్వయంతో ట్రాఫిక్, శాంతిభద్రతలు సహా అవసరమైన చర్యలు తీసుకుంటూ ఉండడం సంతోషకరమన్నారు.

మన్యం ప్రజల ఆరాధ్య దైవం అల్లూరి

విశాలాంధ్ర-నరసరావుపేట: విప్లవ వీరుడు, మన్యం ప్రజల ఆరాధ్య దైవం అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి పురస్కరించుకొని బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎస్పీ కంచి శ్రీనివాసరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అల్లూరి సీతారా మరాజు స్వాతంత్ర్య ఉద్యమంలో చేసిన పోరాటం ఈ సందర్భంగా మనందరం గుర్తు చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో బ్రిటిష్ సామ్రాజ్యం దోపిడిని ఎదురొడ్డ దానికి మన్యం ప్రజల, పేదవారికి అండగా నిలిచి విప్లవ యోధులుగా తయారుచేసి గిరిజనులలో చైతన్యం తీసుకువచ్చిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు ఏ ఆర్ డిఎస్పీ మహాత్మా గాంధీ రెడ్డి, ఎస్బీఐ సీఐ బండారు సురేష్ బాబు, వెల్ఫేర్ ఆర్ ఐ.గోపినాథ్ పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భూసార పరీక్షలపై అవగాహన

విశాలాంధ్ర-వినుకొండ: నియోజకవర్గంలోని బ్రాహ్మణపల్లి గ్రామ రైతుల పొలాలలో రైతులకు భూసార పరీక్షల మట్టి నమూనా సేకరణ విధానం దాని ఆవశ్యకత గుర్చి పల్నాడు జిల్లా వనరుల కేంద్రం అధికారి ఎం.శివకుమారి, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ వివరించారు. ఈ కార్యక్రమంలో వినుకొండ మండల వ్యవసాయాధికారి జి.వరలక్ష్మి రైతులు తమ పొలాలలో ఎకరంకు 7 నుండి 8 చోట్ల మట్టి నమూనాలు సేకరించి నరసరావుపేటలోని భూసార పరీక్ష కేంద్రంనకు పంపించాలని, అనంతరం భూసార పరీక్ష ఫలితాల కార్డులు రైతులు అందజేస్తారని, భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వాడకం చేయటం ద్వారా భూమి చౌడు వారకుండా చేయవచ్చని పెట్టుబడి తగ్గించుకోవచ్చని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సునీత, గ్రామ వ్యవసాయాధికారి భార్గవి, సాయిరాం సింగ్, ఉద్యాన అధికారి రైతులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో కొనకంచివారిపాలెం, రొంపిచర్ల గ్రామాలలో వేంచేసియున్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో గల బ్రహ్మంగారి ఆలయాలలో స్వామివారిని, గోవిందమాంబ అమ్మవారిని ప్రత్యేకముగా, అందంగా అలంకరించి పంచామృత అభిషేక పూజలు, అలంకరణ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, భక్తులు, మహిళలు అధికసంఖ్యలో ఆలయాలను సందర్శించి పూజలు నిర్వహించారు. అనంతరం ఆయా ఆలయాల ఆవరణలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రివేళల్లో ఆలయాలలో భజనా కార్యక్రమాలు నిర్వహించారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన

విశాలాంధ్ర - దాచేపల్లి : నగర పంచాయతీ సహ గ్రామీణ మండలంలోని పలు ప్రాంతాల్లో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగానే దాచేపల్లి, తక్కెళ్ళపాడులో జెండా ఊరేగింపు, ముత్యాలంపాడు, నారాయణపురంలో ఆరాధన ఉత్సవాలు చేశారు. ఈ కార్యక్రమాల్లో విశ్వ బ్రాహ్మణ సంఘీయులు, స్వర్ణకార సంఘ నాయకులు, పాల్గొన్నారు.

శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-దాచేపల్లి : శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మ వారి జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సుప్రభాత సేవతో ఆరంభమైన అమ్మ వారి కార్యక్రమాల్లో భాగంగా నగర సంకీర్తన, పారాయణం, శాంతి హోమం, బాలికలచే పుష్పార్చన, కుంకుమ పూజ నిర్వహించారు. అదే విధంగా 108 మంది ఆర్య వైశ్య బాలికలతో దీపోత్సవం, అమ్మ వారికి విద్యుద్దీపాల అలంకరణతో గ్రామోత్సవం, పవళింపు సేవ కార్యక్రమాలు చేశారు. దేవస్థానం కమిటీ ధర్మకర్త కనిగిరి బాబూరావు, ఉత్సవ కమిటీ చైర్మన్ మాశెట్టి బుజ్జి, అమ్మవారి మహిళా ఉత్సవ కమిటీ, శ్రీ వెంకటేశ్వర మహిళా భక్త సంఘం, శ్రీసీతారామాంజనేయ మహిళా భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు. నారాయణపురంలోని శ్రీ కోదండ రామాలయ స్వామి దేవస్థానంలో శ్రీలక్ష్మి గణపతి, శ్రీచక్ర సహిత కామాక్షి సమేత భీమేశ్వరస్వామి, శ్రీ సుబ్రమణ్యం, నూతన జీవధ్వజ యంత్ర బింబ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమాలు బుధవారం నుంచి ఆరంభమయ్యాయి. తొలి రోజు గణపతి హోమం, అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహించారు.

ట్రక్ డ్రైవింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-నరసరావుపేట: నియోజకవర్గంలో నూతనంగా ట్రక్కు డ్రైవింగ్ శిక్షణ కేంద్రానికి అనుమతులు లభించిన సందర్భంగా రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ సెంటర్ పేరుతో స్థానిక రీజనల్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ వారి కార్యాలయం పక్కనే ఏర్పాటుచేసిన హెవీ డ్రైవింగ్ స్కూల్ను పల్నాడు జిల్లా రవాణా శాఖ అధికారి సంజీవ్ కుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శివ నాగేశ్వరరావుతో జండా ఊపి నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన పల్నాడు జిల్లాలో స్వయం ఉపాధి కోసమే ట్రక్కు డ్రైవింగ్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఈ ట్రక్కు డ్రైవింగ్ శిక్షణ ద్వారానే ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. రవాణా శాఖ జిల్లా అధికారి సంజీవ్ కుమార్ మాట్లాడుతూ ఒక మహిళ స్వచ్ఛందంగా అనేక రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ నేడు ఈ హెవీ డ్రైవింగ్ శిక్షణ ఏర్పాటు చేయటం చాలా సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ మేనేజింగ్ పార్ట్నర్ కనకదుర్గ పద్మజ, రంగశెట్టి రామకృష్ణ, బత్తుల మురళి, కడియాల తాండవ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలోని సంతగుడిపాడు, రొంపిచర్ల శాఖ గ్రంథాలయాలలో గత నెల 28 నుండి వేసవి విజ్ఞాన శిబిరాలు కొనసాగుతున్నాయి. మండలంలో సంతగుడిపాడు శాఖా గ్రంథాలయంలో 10వ రోజైన బుధవారం విద్యార్థులకు పుస్తక పఠనం, కలర్స్ వేయటం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రముఖ కవి, రచయిత అచ్చుల సుబ్బారావు పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలలో ఏర్పాటు చేసిన వేసవి విజ్ఞాన శిబిరములు సద్వినియోగము చేసుకోవాలని అన్నారు. గ్రంథాలయాలకు వచ్చి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్ చార్జ్ గ్రంథాలయాధికారి కె.వెంకటరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

వెంకట్రావుకు నివాళి

విశాలాంధ్ర-పెదకూరపాడు: గ్రామ నాయకులు కృష్ణమనేని వెంకట్రావు మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ మృతుడి నివాసానికి వెళ్లి వారి భౌతికయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ వెంకట్రావు మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అత్తిమల రమేష్, భాష, ఆంజనేయులు, వడ్లమూడి అప్పారావు, బెల్లంకొండ రామ్ గోపాల్ రావు, శెట్టి బుల్లిబాబు, గల్లా బాబురావు, షేక్ ముంతాజ్, మక్కెనసాగరు, నెల్లూరు మల్లికార్జునరావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

ప్రసన్న కుమార్కు డిగ్రీ పట్టా

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో అన్నవరం గ్రామానికి చెందిన సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, హెపటోబిలియరీ సర్జన్ డాక్టర్ వేమూరి ప్రసన్న కుమార్ డిగ్రీ పట్టా పొందినట్లు ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెంగళూరులో జరిగిన రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ 27వ కాన్వొకేషన్ లో సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ డిగ్రీ పట్టా పొందినానని అన్నారు. ప్రస్తుతం డాక్టర్ వేమూరి ప్రసన్న కుమార్ నరసరావుపేటలో బసవ గ్యాస్ట్రో %డ% లివర్ ఇనిస్టిట్యూట్ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లా ప్రజలకు మెరుగైన గ్యాస్ట్రో, లివర్ సంబంధిత వ్యాధులకు వైద్య సేవలు అందించేందుకు వచ్చిన అవకాశమని అన్నారు.

పర్యవేక్షణ లోపం... అధ్వాన్నంగా పారిశుధ్యం

కౌన్సిల్‌లో ప్రజాప్రతినిధుల ఆగ్రహం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా గుంటూరు నగరంలో పారి శుధ్యం అధ్వాన్నంగా తయారైందని పలువురు ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం కార్యాలయానికి పరిమితమైతే సరిపోదని క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి పారిశుధ్యంను మెరుగుపరచాలని డిమాండ్ చేశారు. గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశం నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అధ్యక్షతన బుధ వారం జరిగింది. సమావేశంలో ప్రధానంగా పారిశుదద్యం, తాగునీరు, అభివృద్ధి పనులపై చర్చించారు. గుంటూరులో పారిశుధ్యం సంతృప్తికర స్థాయిలో లేదని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ అసహనం వ్యక్తం చేశారు. దీని కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. వార్డులలో సరిపడా సిబ్బంది లేక పారిశుద్యం క్షీణిస్తుందని పలువురు కార్పొరేటర్‌లు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి వార్డులో అవసరమైన మేర సిబ్బం దిని నియమించాలని వారు కోరారు. అపార్ట్‌మెంట్‌లకు అనధికారంగా తాగునీటి సరఫరా జరుగుతుందని పలువురు వైసీపీ కార్పొరేటర్‌లు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. జ్యోతిర్మయి అపార్ట్‌మెంట్‌కు పరిధికి మించి పైప్ లైన్ ఎందుకు వేశారని ప్రశ్నించారు. దీంతో వైసీపీ, టీడీపీ కార్పొరేటర్‌ల నడుమ వాదోపవాదాలు జరిగాయి. దీనిపై మేయర్ స్పందిస్తూ సందేహాలను నివృత్తి చేయాలని అధికారులను ఆదేశించగా కమిషనర్ వివరణ ఇచ్చారు. అనధికార కుళాయి కనెక్షన్‌లను గుర్తించి చర్యలు తీసుకోవాలని మేయర్ స్పష్టం చేశారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభు త్వంపై ప్రజల్లో అంచనాలు ఉన్నాయని, వారి అంచనాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని చెప్పారు. సమావేశంలో ఎజెండాలోని 30 ప్రశ్నలు, 104 ప్రతిపా దనలు, 240 ప్రియాంబుల్స్ మొత్తంగా 374 అంశాలపై సమగ్ర చర్చ జరిగి ఎజెండాను ఆమోదించారు.

అధికారుల నిర్లక్ష్యం తగదు: ఎమ్మెల్యే గళ్లా మాధవి

పశ్చిమ నియోజకవర్గంలో వీధి దీపాలు, చెత్తనిర్వహణ, డ్రైనేజీ నిర్వహణలో మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం తగదని ఎమ్మెల్యే గళ్లా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా వీధి కుక్కలు, డ్రైనేజీ, చెత్త, వీధి దీపాలు, ప్లాస్టిక్ నియంత్రణ, పార్కుల అభివృద్ధి, ఎల్ఈడీ బోర్డుల ఏర్పాటు, అనధికార బిల్డింగ్ నిర్మాణాలపై చర్యలు, అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్లు, వీధి వ్యాపారుల పట్ల మున్సిపల్ సిబ్బంది దురుసు ప్రవర్తన వంటి అంశాలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి సమావేశంలో ప్రస్తావించారు. నియోజకవర్గంలో పెద్దఎత్తున ఎల్ఈడి బోర్డులు ఏర్పాటు చేశారు. రాత్రిపూట ఈ ఎల్ఈడీ డిస్ప్లే నుంచి వచ్చే వెలుతురు వలన వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దీనికి అనుమతులు ఇవ్వడానికి గల ఆంతర్యం ఏమిటో అధికారులు చెప్పాలని నిలదీశారు. అనధికారిక భవన నిర్మాణాలు జరుగుతున్నాయని, ఒక ఫ్లోర్‌కు అనుమతి తీసుకొని ఐదు ఫ్లోర్‌లు నిర్మిస్తున్నా కూడా టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని సమాధానం ఇవ్వాలన్నారు. చిరు వ్యాపారులను నగరపాలక సంస్థ అధికారులు వేధిస్తున్నారని తనకు పెద్దఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయని, రోడ్డు పక్కన వ్యాపారం చేసుకోవడానికి అనుమతులు లేవని చెప్పి చాలా దురుసుగా ప్రవర్తిస్తున్నారన్నారు. తొలుత వారికి స్ట్రీట్ వెండింగ్ జోన్‌లో స్థలం చూపించి మాత్రమే అక్కడి నుంచి పంపాలని విజ్ఞప్తి చేశారు.

వ్రాతపూర్వక సమాధానాలు ఇవ్వండి: మేయర్

కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నలు అడిగిన ప్రతి సభ్యునికి వ్రాతపూర్వక సమాధానాలు అధికారులు అందించాలని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర ఆదేశించారు. సమావేశ మినిట్స్‌ను ప్రత్యేకంగా నమోదు చేయాలని, సమావేశ అనంతరం మినిట్స్‌ను సభ్యులకు అందించాలన్నారు. ప్రతి సభ్యునికి సమగ్ర సమాధానం, సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. నగరంలో జరిగే ప్రతి అధికారిక అభివృద్ధి పని శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు స్థానిక కార్పొరేటర్‌తో పాటు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులకు ఆహ్వానం తెలియచేయాలన్నారు. గుంటూరు నగర సమగ్రాభివృద్ధికి శాసనసభ్యులు, కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

విశ్వ బ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకుంటుంది: పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విశ్వబ్రాహ్మణులను అన్ని విధాల ఆదుకునేందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ విశ్వకర్మ యోజన, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ వంటి అనేక పథకాలు తీసుకొచ్చి ఆదుకుంటున్నారని కేంద్ర సహాయ మంత్రి, గుంటూరు పార్లమెంట్ సభ్యులు డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 332వ ఆరాధన, గురుపూజ మహోత్సవములు సందర్భంగా స్థానిక అమరావతి రోడ్డు బ్రహ్మంగారి వీధిలో ఉన్న శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవ స్థానంలో మూడవ రోజు స్వామివారికి పంచామృతాభిషేకములు, పల్లకి సేవ అనంతరం వేలాది మందికి అన్నప్రసాద వితరణ గావించారు. కేంద్రమంత్రి ప్రత్యేక పూజలు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు శేషవస్త్రంతో ఎంపీ చంద్రశేఖర్‌ను సత్కరించి బ్రహ్మంగారి జ్ఞాపికను అందజేశారు. దేవస్థానం కార్యదర్శి ఉమ్మడోజు నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఏపీఐఐసీ చైర్మన్ డేగల ప్రభాకర్, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సింహాద్రి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విశ్వకవి రవీంద్రుని సాహిత్యాన్ని నేటి తరం అధ్యయనం చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విశ్వకవి రవీంద్రుని సాహిత్యాన్ని నేటి తరం అధ్యయనం చేయాలని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి పేర్కొన్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్ సాహిత్యాన్ని, ఆ సాహిత్యం ఇచ్చే సంస్కారాన్ని తెలుసుకోవటం ఇప్పటి తరానికి ఎంతైనా అవసరం ఉందన్నారు. స్థానిక అరండల్‌పేట 10వ లైనులో ఉన్న ఠాగూర్ విగ్రహం వద్ద ఠాగూర్ జయంతి కార్యక్రమం బుధవారం జరిగింది. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ తన సాహిత్యం ద్వారా ఠాగూర్ ఈ దేశంలో కుల, మత వర్గాలకు అతీతంగా మానవుడు తయారు కావాలని అభిలషించాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.సదాశివం, నరసింహారావు, జనార్ధనరావు, పీటర్ తదితరులు ఉన్నారు.

ఆపరేషన్ సిందూర్‌కు డాక్టర్ ఉమా శంకర్ మద్దతు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పాకిస్తాన్‌లో ఉగ్రవాదాన్ని మట్టుపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర'కు గుంటూరు తూర్పు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్, ప్రముఖ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం సాయంత్రం నాజ్ సెంటర్‌లోని వాజ్‌పేయి విగ్రహం వద్ద ఆపరేషన్ సిందూరకు మద్దతుగా డాక్టర్ ఉమా శంకర్ ఆధ్వర్యంలో సంఘీభావ ర్యాలీ చేపట్టారు. అనంతరం డాక్టర్ ఉమా శంకర్ మాట్లాడుతూ పాకిస్తాన్‌లోని ఉగ్రవాద మూకలను తుదముట్టించేందుకు ప్రధాని మోడీ, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో ఆపరేషన్ సిందూర తలపెట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో బీజేపీ గుంటూరు తజిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు, మండల అధ్యక్షులు మలిశెట్టి పవన్ కుమార్, మైనారిటీ మోర్చా నాయకులు కుద్దూస్, రఫీ, బీజేపీ నాయకులు సురేష్ కుమార్ జైన్, బజరంగ్ రామకృష్ణ, నాగేశ్వరావు, జితేంద్ర గుప్తా, మనోజ్, అనిల్, బాబురావు, కామేపల్లి వెంకటేశ్వర్లు, ఫర్హానా, టీడీపీ నాయకులు కొనకళ్ళ సత్యం, జనసేన నాయకులు శనక్కాయల శివరామ హైమావతి, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

భారత సైన్యం పోరాట పటిమకు ప్రతీక ఆపరేషన్ సిందూర్: జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : భారత సైన్యం అసమాన పోరాట పటిమకు ప్రతీక ఆపరేషన్ సిందూర్ అని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కొనియాడారు. ఈ సైనిక చర్య ద్వారా త్రివిధ దళాలు ప్రదర్శించిన అసాధారణ ధైర్యసాహసాలు, సమర్థత, నిబద్ధతను హృదయపూర్వకంగా అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆపరేషన్, దేశ భద్రతను కాపాడేం దుకు, శాశ్వతంగా ఉగ్రవాద పీడను వదిలించేందుకు చేపట్టిన అత్యంత కీలకమైన చర్యగా అభివర్ణించారు. బుధవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. భారత సైనికుల అచంచలమైన దేశభక్తి, యుద్ధసన్నద్ధత గురించి మాటల్లో వర్ణించలేమన్నారు. ఇదే సమయంలో ఆపరేషన్ సిందూర్ ద్వారా, భారత సైన్యం శత్రువులకు గట్టి హెచ్చరిక జారీ చేసినట్లైందన్నారు. భారత దేశ సార్వభౌమత్వంపై ఎవరూ కన్నెత్తి చూడలేరని, ఎక్కడైనా దాక్కున్న ఉగ్రవాదులను వెలికితీసి నిర్మూ లించే సామర్థ్యం మన సైన్యానికి ఉందని ఈ దాడితో రుజువు చేశారన్నారు. ఈ ఆపరేషన్ దేశ ప్రజల్లో ధైర్యం నింపడమే కాక, అంతర్జాతీయ సమాజంలో మన శక్తిని బలోపేతం చేసిందన్నారు.

భూసార పరీక్షలతో రైతులకు మేలు

విశాలాంధ్ర-నూజెండ్ల: భూసార పరీక్షల కొరకు నిర్దేశించిన లక్ష్యం మేరకు మట్టి నమూనాలను సేకరించి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా వనరుల కేంద్రం (డీఆర్సీ),డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (డీడీఏ)ఎం. శివకుమారి అన్నారు. మండలంలోని ఉప్పలపాడు, తలర్లపల్లి రైతు సేవా కేంద్రాల పరిధిలో సిబ్బంది చేపడుతున్న మట్టి నమూనాల సేకరణ కార్యక్రమంను డీడీఏ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మట్టి నమూనాల సేకరణతో పాటు రైతు వివరాలు, పంటల సాగు వివరాలు ఏప్పటికప్పుడు సాయిల్ హెల్త్ కార్డ్ యాప్‌లో ఆన్లైన్‌లో నమోదు చేయాలని సూచించారు.రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన మట్టి నమూనా సేకరణ కార్యక్రమంను రైతులు అందరూ సద్వినియోగపరచుకోవాలని కోరారు. సేకరించిన నమూనాలలో ప్రయోగశాలో పరీక్ష అనంతరం ఉదజని సూచిక, లవణ పరిమాణం, సేంద్రీయ కర్బనం, సూక్ష్మ పోషకాలు స్థాయి ఎలా ఉన్నదో నిర్ధారిస్తూ ఉన్న సమాచారంతో కూడిన నేల ఆరోగ్య పత్రంను రైతులకు అందజేయునట్లు తెలిపారు. ఏఈవో ఎలీషా,బి.అప్పారావు, విహెచ్‌ఏ తేజస్వి తదితరులు పాల్గొన్నారు.

లింకు దస్తావేజులు పోయినవి

గుంటూరు సిటి, బృందావన గార్డెన్స్ 7వ లైను, వసుంధర రెసిడెన్సీ, ఫ్లాట్ నెం. 4రు నివాసి లేటు మున్నంగి నాగిరెడ్డి గారి కుమారుడు **మున్నంగి వెంకట రామిరెడ్డి** (సెల్:8309222707) తెలియజేయునది.నా పేరిటకు గుంటూరు ఎస్.ఆర్.ఓలో రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం.4471/2001నకు లింకు దస్తావేజులు అయిన ద.నెం.**13308/1984**(విక్రయ దస్తావేజు), ద.నెం.**438/1992** (ఇర్రవోకబుల్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ), ద.నెం.**2482/1994**(విక్రయ దస్తావేజు) మూడింటిని ది.13-04-2025న నా ఇంటి వద్ద నుండి బృందావన గార్డెన్స్ సెంటర్‌కు ఫొటోస్టాట్ కోసం టూవీలర్ పై వెళ్లుచుండగా పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 290 / 2025

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Between :

STATE BANK OF INDIA, SME Branch, Arundelpet, Guntur, Rep. by its Chief Manager. ...APPLICANT

And

1.M/s. Mibasu Garments Pvt. Ltd., Rep. by its Directors: Miriyala Khadyoth and Miriyala Harini. R/o. Beside KBC Crushers, 6th Mile, Perecharla - 522005.
2. Miriyala Khadyoth, S/o. Suresh Babu.
3. Miriyala Harini, D/o. Bala Kumar.
4. Miriyala Bala Suresh, S/o. Paul. All 2-4 are R/o. Dr.No.11-820,Munuswami Nagar, 2nd line, Nagaralu, Amaravathi Road, Guntur-522034. ...DEFENDANTS

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act.1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file Written statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **21-05-2025** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

O.A. No. 135 / 2025

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Between :

STATE BANK OF INDIA, SME Branch, Arundelpet, Guntur, Rep. by its Chief Manager. ...APPLICANT

And

1.M/s. Karthikeya Enterprises,Rep. by its Prop.: Karri Anjani Priyadarsini, W/o. Karri Sai Babu, R/o. Plot No.4, Block No. 22N, Phase IV, IDA Auto Nagar, Guntur City - 522001.
2. Karri Anjani Priyadarsini, W/o. Karri Sai Babu, R/o. Plot No.4, Block No. 22N, Phase IV, IDA Auto Nagar,Guntur City - 522 001. ...DEFENDANTS

SUMMONS BY WAY OF PAPER PUBLICATION

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act.1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file Written statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **15-05-2025** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM

NRI COLLEGE OF NURSING
NRI Medical College Campus, Chinakakani, Mangalagiri, Guntur (Dt), A.P.
M.Sc. (N) Admissions under Management quota for the year 2024-25
• M.Sc. Nursing - (2 years) : (Both for Males & Females)
- B.Sc.(N) with 1 year work experience by 31-10-2024 after registration, with 55% aggregate marks (50% for SC / ST candidates).
- Post Basic B.Sc (Nursing) with minimum 1 year work experience by 31.10.2024 (Prior or After)
- No upper age limit as per INC Regulation
Clinical Specialities Available ▸ Medical Surgical Nursing ▸ Paediatric Nursing ▸ Psychiatric Nursing ▸ Community Health Nursing ▸ Obstetrics & Gynaecological Nursing
for more details visit our website : www.nrias.net
or call : 90000 09985, 99633 27555
Management NRIAS

సమస్యలపై దృష్టి సారించాలి: ఎంపీ

విశాలాంధ్ర-సత్తెనపల్లి: నియోజకవర్గంలో మంజూరైన గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలని, సాగు నీటి పారుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కోరారు. కాకతీయ కల్యాణ మండపంలో సత్తెనపల్లి నియోజకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీ నారాయణ, పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జాయింట్ కలెక్టర్ గనోర్ సూరజ్ ధనంజయ్, అన్నీ శాఖల అధికారులు పాల్గొన్నారు. నియోజకవర్గంలో రోడ్లు, బ్రిడ్జిల సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని, సత్తెనపల్లి మండలంలోని లక్కరాజు గార్లపాడు రోడ్ లోని శిధిలావస్థ బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని, సత్తెనపల్లి అమరావతి మార్గంలో నందిగామ వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులను చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. దేవాదాయ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

బాధ్యతగా ప్రవర్తించాలి: కమిషనర్

విశాలాంధ్ర-పొన్నూరు: పట్టణ జడ్పీ పాఠశాలలో బుధవారం అలిం కో, పురపాలక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో దివ్యాంగులు, వయోవృద్ధులకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరం జరిగింది. ఈ శిబిరంలో సచివాలయ వెల్ఫేర్ సిబ్బంది, ఇతర సిబ్బంది సమ యపాలన పాటించకపోవడంతో కమిషనర్ ఎం.రమేష్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇష్టం వచ్చినట్లు వచ్చి వెళ్ళటం కాదని బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని నెల నెల జీతాలు తీసుకుంటున్నాం అని సిబ్బందిని మందలించారు. ఆలస్యంగా వచ్చిన వారి పేర్లు నమోదు చేసుకొని చర్యలు తీసుకోవాలని ఆర్వో వెంకటేశ్వరరావుకు సూచించి సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు. శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-దుర్గి: 2025-26 సంవత్సరానికి గాను ప్రవేట్ పాఠశాలల్లో 1వ తరగతిలో చేరి ఉచిత విద్యను అభ్యసించటానికి దరఖాస్తులు కోరుతున్నట్లు యం.ఇ.ఓ.బెంజిమిన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఏపీ విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం ప్రవేట్ పాఠశాలల్లో 25శాతం సీట్లు కేటాయించాలని కమిషనర్ ఆఫ్ ఎ డ్యుకేషన్ వారు నిర్ణయం తీసుకుంది. వారి ఆదేశాల మేరకు ఈ ప్రకటన విడుదల చేశామన్నారు. ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ, అనాధ పిల్లలు, బలహీన వర్గాలకు చెందిన (రూ.లక్షన్నర ఆదాయం ఉన్న) వారు కూడా దరఖాస్తులు చేసుకోవచ్చు అన్నారు. ఆధార్ కార్డు,రేషన్ కార్డు,కులం, ఆదాయం ధ్రువీ కరణ పత్రాలు,ఒక ఫోటో జత పర్చి ఈ నెల 15వతేది లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ జయంతి

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండల కేంద్రమైన రొంపిచర్లలో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయంలో బుధవారం అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అమ్మవారిని ప్రత్యేకంగా, అందంగా అలంకరించి పంచామృత అభిషేక పూజలు నిర్వహించారు.మహిళలు, భక్తులు, గ్రామస్థులు అమ్మవారిని సందర్శించి కుంకుమ పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్దకు వచ్చిన వారికి ఆలయ కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు మద్ది రామచంద్రరావు, మద్ది బ్రహ్మానందరావు, ఆర్య వైశ్యులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

కాసా రాంబాబు

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: ఈ నెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు కోరారు. పల్నాడు జిల్లా పిడుగురాళ్ల బస్టాండ్ సెంటర్లో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులతో కలసి ఆయన మాట్లాడారు. ఈ సమ్మెలో దేశవ్యాప్తంగా సుమారు 10కోట్ల మంది కార్మికులు పాల్గొంటారని, కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్‌లు, ప్రజా వ్యతిరేక ఆర్థిక నిర్ణయాలకు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు, భారతదేశ సార్వభౌమత్వాన్ని కాపాడడానికి, తమ నిరసనను తెలియజేయనున్నామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పెంచడం ద్వారా కార్మికులను అణిచివేసే కుట్రలకు పాల్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో కార్మిక కర్షక రాజ్యం ఆవిర్భావం తప్పక జరుగుతుందని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు రావాల్సిన సంక్షేమ బోర్డులో ఉన్న నిధులు గాని క్లెయిమ్స్ గాని ఏమాత్రం అందల్లేదని తక్షణమే పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు కూలీలకు 200 రోజులు పని కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు గర్నెపూడి నాగేశ్వరావు, చింతపల్లి రమేష్, కుమ్మరి ప్రకాష్, రామయ్య, బంక బుజ్జి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలోకి పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులు

కమిషనర్‌కు జేఏసీ నాయకులు సమ్మె నోటీసు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఈ నెల 20న జరిగే దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో గుంటూరు నగరపాలక సంస్థలో పని చేస్తున్న పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికులందరూ పాల్గొంటున్నట్లు మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా సమ్మె నోటీసును కమిషనర్ పులి శ్రీనివాసులుకు బుధవారం అందజేశారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలు రద్దు చేసి వాటి స్థానంలో తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విరమించుకోవాలని, మున్సిపల్ కార్మికులను 60 సంవత్సరాల నుంచి రిటైర్డ్ చేసిన, చనిపోయిన, అనారోగ్యం బారినపడిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉపాధి కల్పించాలని, వెంటనే పీఆర్సీ విడుదల చేసి వేతనాలు పెంచాలని తదితర డిమాండ్లతో సమ్మె జరుగుతుందని వెల్లడించారు. ఈ సమ్మెలో మున్సిపల్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కమిషనర్‌కు సమ్మె నోటీసు అందించిన వారిలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) నగర ప్రధాన కార్యదర్శి కోట మాల్యాద్రి, గుంటూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి పరికల్లు రవికుమార్, ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, నగర అధ్యక్షుడు పునేపల్లి శ్రీనివాసరావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆకిటి అరుణ్ కుమార్, నగర అధ్యక్షుడు అంజిబాబు ఉన్నారు.

రాష్ట్ర గ్రంథాలయ అధికారిని కలిసిన ఉద్యమ వేదిక నాయకులు

విశాలాంధ్ర-తాడేపల్లి : ఇటీవల ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్వికాస ఉద్యమ వేదిక రాష్ట్రస్థాయి సదస్సులో చేసిన తీర్మానాలతో కూడిన వినతిపత్రాన్ని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంస్థ సంచాలకులు కృష్ణమోహన్‌కు బుధవారం విద్యా భవన్‌లో వారి చాంబర్‌లో కలిసి ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్ వికాస ఉద్యమ వేదిక నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ.. ఈ వినతిపత్రంలోని విజ్ఞాపనలు చదివి రాష్ట్ర గ్రంథాలయ సంస్థ పక్షాన తీసుకోవాల్సిన చర్యల గురించి ఆలోచన చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రతి సంవత్సరం రాజా రామ్మోహన్ రాయ్ ఫౌండేషన్ కలకత్తా వారి పుస్తకాల కొనుగోలు తాలూకా నిధులు విడుదల విషయం చూడవలసిందిగా కూడా వేదిక సంచాలకుల దృష్టికి తీసుకువెళ్లింది. ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలు తీసుకుంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ వేదిక కన్వీనర్ వల్లూరి శివప్రసాద్, కె.లక్ష్మయ్య, పల్లవి వెంకటనారాయణ, చలపాక ప్రకాష్, నానా తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

విశాలాంధ్ర- దాచేపల్లి : సార్వత్రిక ఎన్నికల సమయంలో కూటమి నాయకత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఇప్పటికైనా అమలు చేయాలని ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి, సీపీఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. ఈ నెల 20న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ ఏఐటీయూసీ, సీపీఐ సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రచార జాతా బుధవారం దాచేపల్లి చేరుకుంది. ఈ సందర్భంగా నారాయణపురంలోని సీపీఐ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సభకు ఏఐటీయూసీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, సీపీఐ మండల శాఖ కార్యదర్శి కొమెర వెంకట్రావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కాసా రాంబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నట్లు ఆరోపించారు. సంక్షేమ బోర్డు ద్వారా భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబరు కోళ్ళను రద్దు చేయాలని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతు కూలీలకు ఏడాదికి 200 పని దినాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గురజాల నియోజకవర్గ అధ్యక్షుడు వేముల వెంకటరెడ్డి, సీపీఐ గురజాల నియోజకవర్గ కార్యదర్శి మందపాటి రమణారెడ్డి, పార్టీ సీనియరు నాయకులు బుర్రి కృష్ణారెడ్డి, తెలనాకుల సత్యనారాయణ, తమ్మిశెట్టి శ్రీరాములు, పత్తిపాటి వెంకట నాగరాజు, రేపూరి రామయ్య, నేరెళ్ళ కొండలు, శ్రీలక్ష్మి నరసింహ ప్రైవేట్ స్కూల్స్, కాలేజీ డ్రైవర్ల యూనియన్ నాయకులు మొగతాల సైదారావు, మేడి మహేష్, ఈసూబ్ బేగ్, గద్దం శ్రీనివాసరావు, ఆవుల భాస్కరరావు, కొర్లకుంట శివరామకృష్ణ, మందపాటి నాగేశ్వరరావు, సీహెచ్ ప్రకాశరావు, పాతకోటి జానేష్ పాల్గొన్నారు.

సమర్థవంతమైన నాయకుడు జగన్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి సమర్ధవంతమైన నాయకుడని అవర్ స్టేట్ అవర్ లీడర్, ఇండియన్ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు జి.శాంతమూర్తి అన్నారు. శాంతమూర్తి ఆధ్వర్యంలో ఇండియన్ ఆర్మీ ఆఫీసర్ కిరణ్, పొలిటికల్ ఎనాలసిస్ట్ రేఖ, ఎన్ఆర్ఐ అక్కినేని ఆనంద్‌లు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాంతమూర్తి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హయాంలో ప్రభుత్వ పాఠశాలలకు మేలు చేకూర్చి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించారన్నారు. ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా మహమ్మారిని సైతం ఎదుర్కొని ప్రజల ప్రాణాలను కాపాడారని చెప్పారు.

విప్లవ స్ఫూర్తి రగిల్చిన అల్లూరి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: గిరిజనుల్లో విప్లవ స్ఫూర్తి రగిలించిన ధీరుడు అల్లూరి సీతారామరాజు అని గిరిజన సంఘాల నాయకులు కొనియాడారు. ఏపీ గిరిజన సంఘాల ఐక్య వేదిక కార్యాలయంలో బుధవారం అల్లూరి సీతారామరాజు, విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఇరువురి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన గొప్ప యోధుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులో ప్రాణత్యాగం చేశారని పేర్కొన్నారు. రవీంద్రనాథ్‌ఠాగూర్ స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొనటంతో పాటు తన రచనల ద్వారా సమాజాన్ని జాగృతం చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు బి శ్రీనునాయక్, ఎస్ నాగరాజు, పి వెంకటబుల్లోడు, కె శ్రీనివాసరావు, శామ్యూల్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి : కాసా

విశాలాంధ్ర-మాచర్ల : లేబర్ కోడ్స్ రద్దు, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు కోరారు.స్థానిక సిపిఐ కొమెర వీరాస్వామి భవన్‌లో బుధవారం జరిగిన ఆ సంఘం నాయకుల సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ బిజెపి పాలనలో కార్మికులకు సంక్షేమం కరువైందన్నారు. కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వాలు ఆ దిశలో కనబడటం లేదన్నారు. కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయకపోగా ఉన్న పరిశ్రమలను ప్రైవేటీకరణకు పాల్పడటం దుర్మార్గమన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు తొత్తులుగా మారాయన్నారు. కార్మికుల శ్రమను కార్పొరేట్లకు దోచిపెట్టేందుకే ప్రభుత్వాలు చట్ట సవరణలకు పాల్పడుతున్నాయన్నారు. కార్మికుల సంక్షేమ బోర్డుకు నిధులను కేటాయించి ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్ పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని కోరారు. సమ్మెకు పెద్ద ఎత్తున కార్మికులు ప్రజాసంఘాలు ప్రజలు అభిమానులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో మిద్దెపోగు బాబురావు, కొమెర వెంకట్రావు, గాజుల చెన్నయ్య, విష్ణుమునకల అప్పారావు, మాచర్ల చెన్నయ్య, మాచర్ల బాబు, యోగి, మంజుల లక్ష్మయ్య, కొనపర్తి బ్రహ్మచారి, నర్రా రంగస్వామి, బత్తిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత పోటీల్లో బంగారు పతకాలు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : నగరంలోని ఉదయపు నడక మిత్రమండలి భవనంలో బుధవారం జరిగిన యోగ శిక్షణ తరగతుల్లో యోగ గురువులు ఘంటసాల గురునాథ్ బాబు, మద్దాల చింతయ్య, శీలం రమేష్, పలువురు యోగ సభ్యులు అందరు కలిసి ఇటీవల కర్ణాటక రాష్ట్రంలో మైసూర్ లోని అవధూత దత్తపీఠం వారు నిర్వహించిన భగవద్గీత పోటీ పరీక్షల్లో బందరువాసులు ఘంటసాల మహాలక్ష్మి, ఘంటసాల ఉమాదేవి పాల్గొని అఖండ విజయం సాధించి బంగారు పతకాలు సాధించిన ఇరువురి విజేతలకు పుష్పగుచ్చాలు ఇచ్చి కాశీర్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. విజేతలైన వారిరువురికి యోగ గురువులు గురునాథ్ బాబు సతీమణి కావడం విశేషం. వీరిరువురు గత రెండు సంవత్సరాలుగా కఠోర దీక్షతో నిత్య సాదన చేసి భగవద్గీత లోని 18 అధ్యాయాలు, సమస్త శ్లోకాలు కంఠస్థం చేసి పరీక్ష సమయంలో నిర్వాహకులు అడిగిన అన్ని శ్లోకాలను వారు గడగడ చెప్పి బంగారు పతకాలను సాధించారు. శ్రమ, దీక్ష, పట్టుదల వారి విజయానికి కారణమని పేర్కొన్నారు. ఈ బంగారుపతకాలను జూన్ నెలలో పూజ్యులు గణపతి సచ్చిదానంద స్వామీజీ సువర్ణ హస్తాలతో వారి చేతుల మీదుగా మహాలక్ష్మి, ఉమాదేవి అందుకోనున్నారు.

నగరంలో వైట్ గోల్డ్ షోరూమ్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : బంగారాన్ని నగదు రూపంలోకి మార్చుకోవాలనుకునే వారు వైట్ గోల్డ్ సంస్థను సంప్రదించాలని సంస్థ సేల్స్ హెడ్ మిథున్ కుమార్ శెట్టి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో మొదటి షోరూమ్ ను విజయవాడలో ప్రారంభించామని గుంటూరు తిరుపతి ప్రాంతాల్లో ప్రారంభించనున్నామన్నారు. బందరు రోడ్డులోని కళానికేతన్ ఎదురుగా వైట్ గోల్డ్ సంస్థ కార్యాలయం ప్రారంభోత్సవం ఉత్సాహంగా సాగింది. సంస్థ సేల్స్ హెడ్ మిథున్ కుమార్ శెట్టి, సేల్స్ మేనేజర్ సల్మా లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పాత వాడకానికి లేని బంగారు ఆభరణాలను కొనుగోలు చేయడంలో వైట్ గోల్డ్ నిపుణత కలిగిన సంస్థ అని తెలిపారు. కేవలం 30 నిమిషాల్లోనే ప్రక్రియ పూర్తి చేసి తక్షణమే నగదును అందిస్తుందన్నారు. 2017 లో బెంగుళూరులో ప్రారంభమైన వైట్ గోల్డ్ సంస్థ అంచెలంచెలుగా విస్తృతం చేస్తున్నామన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనల మేరకు విజయవాడలో షోరూమ్ ను ప్రారంభించామన్నారు. ఆర్థిక అవసరాల సమయంలో బంగారం విక్రయించే వారికి గౌరవ ప్రదమైన పద్ధతులతో కూడిన తేలికపాటి మార్గాన్ని అందించాలనే లక్ష్యంతో ముందుకు వచ్చామన్నారు. చెల్లింపుల ప్రక్రియలో అత్యున్నత స్థాయి నమ్మకాన్ని నిర్ధారించడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నామన్నారు. ప్రారంభోత్సవంలో సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

కన్యకా పరమేశ్వరి పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-కూచిపూడి : శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు సందర్భంగా బుధవారం మొవ్వలో ఆర్యవైశ్య సోదర సోదరీమణులు అందరూ పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు అనంతరం గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొవ్వ మండల ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి పువ్వాడ సురేష్, గ్రామస్తులునందిపాటివెంకట నాగ రమేష్,మాటూరు వెంకటేశ్వరరావు, గార్లపాటి వెంకటేశ్వర రావు తో పాటుఆర్యవైశ్యప్రముఖులు పాల్గొన్నారు.

మైకా శుద్ధి పరిశ్రమ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర- విజయవాడ లబ్బీపేట : నెల్లూరు జిల్లాలో అపారమైన ఖనిజ సంపద ఉన్న నేపథ్యంలో క్వార్జ్, మైకా శుద్ధి పరిశ్రమను నెల్లూరులోనే ఏర్పాటు చేయాలని నెల్లూరు జిల్లా క్వార్జ్ మైకా మైనింగ్ యజమానులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విజయవాడ బందర్ రోడ్డు లోని ఒక హొటల్లో నెల్లూరు జిల్లా క్వార్జ్, మైకా మైనింగ్ యజమానుల సమావేశం జరిగింది సమావేశానంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మైనింగ్ వ్యాపారులు మాల్యాద్రి మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో తాము ఎన్నో ఏళ్లగా క్వార్జ్, మైకా మైనింగ్ చేస్తున్నట్లు తెలిపారు.క్వార్జ్, మైకా ను చైనా దేశానికి పంపి ప్రాసెసింగ్ చేయడం వలన మైనింగ్ వ్యాపారులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం క్వార్జ్, మైకా కు మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చైనాకు ఎగుమతులు నిలిపివేసి ప్రాసెసింగ్ యూనిట్ను నెల్లూరు జిల్లాలోని ఏర్పాటు చేయాలని సూచించారు. నెల్లూరు జిల్లాలో అపార ఖనిజ సంపద ఉందని ఆ సంపదను సద్వినియోగం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.క్వార్జ్, మైకా ను చైనా ఇతర దేశాలకు ఎగుమతిని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. చైనా పంపి ప్రాసెసింగ్ చేయడం వల్ల మనం నష్టపోతున్నామని, ఇక్కడే చేస్తే మన వాళ్లకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు.ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఈ విషయాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టి కి తీసుకు వెళ్లారనీ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీటి పై రీసర్వే చేసిందనీ, అరవై ప్రాంతాల్లో ఇప్పటికే మైనింగ్ కు అనుమతి ఇచ్చారన్నారు. మరో పన్నెండు ప్రదేశాల్లో ఇంకా అనుమతి ఇవ్వాల్సి ఉందన్నారు. ప్రభుత్వం వీటకి కూడా అనుమతి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. 2024 లో అక్రమాలు గుర్తించి మైనింగ్ నిలిపివేయడం వల్ల క్వార్జ్, మైకా మైనింగ్ యజమానులు చాలా నష్టపోయామన్న ఇపుడైనా మా ఇబ్బందులు గుర్తించాలన్నారు. అక్రమ మైనింగ్ జరకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.కొంతమంది అడ్డదారుల్లో క్వార్జ ముడిసరుకు తరలించేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. నెల్లూరు జిల్లాలో క్వార్జ ప్రాసెసింగ్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా రాష్ట్ర అభివృద్ధి కూడా జరుగుతుందన్నారు.క్వార్జ ప్రాసెసింగ్ వల్ల చైనా వ్యాపారస్తులు నెల్లూరు కి రావడం ద్వారా ఎగుమతులు పెరుగుతాయన్నారు. అక్రమ మైనింగ్ నిరోధించాలి, క్వాలిటీ మెటీరియల్ ఎగుమతి అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ దిశగా ప్రభుత్వం ఆలోచనలు చేసి అమలు చేస్తే... ప్రభుత్వానికి ఆదాయం, ప్రజలకు ఉపాధి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో భరత్ బాబు (కృష్ణా మైనింగ్ కంపెనీ), ఆనంద్ (జింపెక్స్ జీఎం), ప్రసాద్ నాయుడు (గెలాక్సీ మైన్), విక్రం రెడ్డి (లక్ష్మీ గణపతి మైన్) తదితరులు పాల్గొన్నారు..

సూత్రా వేసవి వస్త్రాల ప్రత్యేక ఎగ్జిబిషన్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ: వేసవి సందర్భంగా ప్రత్యేక వస్త్రాల శ్రేణిని అందుబాటులోకి తీసుకువచ్చేలా సూత్రా ఫ్యాషన్ ఎగ్జిబిషన్ ను ఏర్పాటు చేసినట్టు సూత్ర రీజనల్ కోఆర్డినేటర్ ఉమేష్ మాంధ్య తెలిపారు. విజయవాడ నగరంలోని శ్రీ శేషసాయి కళ్యాణ వేదికలో బుధవారం సూత్రా ఎగ్జిబిషన్ను అతిథులుతో కలిసి ప్రారంభించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫ్యాషన్ దుస్తులతో పాటు హాయినిచ్చే వేసవి దుస్తుల ప్రదర్శనను ఏర్పాటు చేసామన్నారు. ఈ ప్రదర్శన అమ్మకాలు మే 7, 8 తేదీలలో రెండు రోజులు మాత్రమే ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు ఉంటుందన్నారు. ఇది ఒక అద్భుతమైన ఫ్యాషన్ ప్రపంచం అన్ని రకాల సాంప్రదాయ మరియు ఆధునిక వస్త్రాలు ప్రతి వేడుకకు అవసరమైనవి ఈ ప్రదర్శనలో లభిస్తాయన్నారు. రాజ్ రూపికాస్ , వారసత్వ ఉత్తమ ఫ్యాషన్స్ నిలయం ఖ్వాహిష్, ఆధునిక ఫ్యాషన్స్ కు అద్దం పట్టే శైరీ ఫ్యాషన్ కోర్ట్, సమకాలీన వస్త్ర నందనం సదా ముంబాయి, వేసవిని మైమరపించు ఎత్నిక్ వేర్ %-% టెక్నో డార్జి, మహాలక్ష్మి జ్యుయలర్స్, హెర్సాఖీ జ్యుయల్స్ , ఎస్ జె ఎస్ జ్యుయలర్స్ వంటి సంస్థలు తమ ఉత్పత్తులను ఈ ప్రదర్శనలో మీకు అందుబాటులో ఉంచాయని చెప్పారు. ఈ సూత్రా ప్రదర్శన వేసవిలో సౌకర్యంగా ఉండే స్టయిల్ మిళితమైన వస్త్రాలతో ఉంటుందన్నారు.

శ్రీవీరబ్రహ్మేంద్రస్వామికి విశేష పూజలు

విశాలాంధ్ర-చల్లపల్లి : కాలజ్ఞాన తత్వవేత్త శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆరాధన మహోత్సవం సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ పార్కు ఎదురుగా ఉన్న శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో బుధవారం విశేష పూజలు చేశారు. ఉదయాన్నే స్వామివారికి ఆవుపాలతో అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. చల్లపల్లి మండల విశ్వబ్రాహ్మణ సంఘ పెద్దలు, భక్తులు పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు.

కాలిఫోర్నియా బాదం పోషకాల చక్కదనంతో అమ్మ ఆరోగ్యాన్ని వేడుక

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఈ మాతృ దినోత్సవ వేళ, అమ్మను జాగ్రత్తగా చూసుకోవడం ద్వారా వేడుక జరుపుకుందాం. ఇందుకు ఒక ఆలోచనాత్మక మార్గం కాలిఫోర్నియా బాదంను ఆమె దినచర్యలో భాగం చేయడం. గింజల రాజుగా పిలువబడే కాలిఫోర్నియా బాదం, ప్రోటీన్, జింక్, మెగ్నీషియం, విటమిన్ ఇ వంటి 15 ముఖ్యమైన పోషకాలకు సహజ వనరు. ఆమె దినచర్యలో కొన్ని బాదం పప్పులను జోడించడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంతో పాటుగా, గుండె ఆరోగ్యానికి మద్దతు అందిస్తుంది. మెరిసే చర్మానికి, బరువు నిర్వహణకు, శక్తిని అందించడంలో సహాయపడుతుంది.

కాపు తెలగ బలిజ ఒంటరి కులాలపై వివక్షత తగదు

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాపు సామాజిక వర్గాలకు మేలు జరుగుతుందని కొండంత ఆశతో ఉన్నామని అయితే అందుకు విరుద్ధంగా ఈ ప్రభుత్వంలో కాపు తెలగ బలిజ ఒంటరి కులాలు పట్ల పూర్తిగా కుల వివక్షతను చూపుతున్నారని కాపు ఐక్య వేదిక రాష్ట్ర చైర్మన్ రావి శ్రీనివాస్ ఆరోపించారు.బుధవారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో కాపు సామాజిక వర్గానికి ఇతర కులాలకు పూర్తి అన్యాయం జరిగిందని కొండత అశతో కూటమి ప్రభుత్వంలో అయినా న్యాయం జరుగుతుందన్న ఆశతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నమ్మి ఈ ప్రభుత్వానికి పెద్ద ఎత్తున ఆదరించి అధికారంలోకి తీసుకురావడం జరిగింది అన్నారు. ప్రధానంగా బీసీలకు కానీ ఓసీలకు కానీ ఇబ్బంది లేకుండా కాపు తెలగ బలిజ ఒంటరి కులాల వారికి మహారాష్ట్రలో మరాఠాలకు అమలు చేస్తున్న మాదిరిగా 10% ప్రత్యేక రిజర్వేషన్ జనాభా ప్రాతిపదిగా అమలు చేయాలన్నారు.కాపు కార్పొరేషన్‌కు ఎన్నికల హామీ మేరకు ఏడాదికి రూ.3,000 కోట్లు చొప్పున సత్వరమే నిధుల విడుదల చేయటంతో పాటు కార్పొరేషన్ డైరెక్టర్లను వెంటనే నియమించాలన్నారు. కాపు కులానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు మహనీయుల ప్రముఖుల పట్ల కుల వివక్షత విడనాడాలన్నారు. కన్నెగంటి హనుమంతు పల్నాడు జిల్లా అని, వంగవీటి మోహన రంగా కృష్ణాజిల్లా అని నామకరణం చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జానపాముల నాగేంద్ర కుమార్ రాష్ట్ర కన్వీనర్ బోడపాటి పెదబాబు కాకిలేటి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు

విశాలాంధ్ర

రాజభాష పటిష్ఠంగా అమలు చేయాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : అధికారిక కమ్యూనికేషన్‌లో హిందీ యొక్క ప్రాముఖ్యతను పటిష్టం చేస్తూ, దాని అమలును మరింతగా కొనసాగించడంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని విజయవాడ డివిజన్ టోలిక్ ఛైర్మన్,డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఎ. పాటిల్ సూచించారు.టౌన్ అధికార భాషా అమలు కమిటీ (టోలిక్) సమావేశం బుధవారం డివిజనల్ రైల్వే ఆడిటోరియంలో డిఆర్‌ఎం అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా డిఆర్‌ఎం మాట్లాడుతూ అధికారిక కమ్యూనికేషన్‌లో హిందీ బాష అత్యంత కీలకమైన పాత్రను పోషిస్తుందన్నారు.విజయవాడ డివిజన్‌లో రాజభాషా విభాగం అంకితభావంతో కృషి చేసినందుకు అభినందనలు తెలుపుతున్నామన్నారు. హిందీపై పెరుగుతున్న ప్రాప్యత రోజువారీ కార్యకలాపాలలో దాని అమలును సులభతరం చేస్తుందన్నారు.టోలిక్ సమావేశాలు,పోటీల వంటి కార్యక్రమాలు దాని వినియోగాన్ని మరింత ప్రోత్సహిస్తున్నాయని అన్నారు. తమ అధికారిక కార్యక్రమాలలో హిందీని పెంపొందించడంలో వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలు చేస్తున్న సహకారాన్ని ప్రశంసించారు. డివిజన్‌లోని రాజభాషా విభాగం ఎస్సీఆర్ ర్యాంకింగ్ చేయడం పట్ల అభినందించారు. జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకమైన ఆచార్య రఘువీర్ చల్ వైజయంతి అవార్డు రావటం జరిగిందన్నారు.అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్, (ఆపరేషన్స్)శ్రీనివాసరావు కొండా మాట్లాడుతూ హిందీ బాషాను అమలు చేయటానికి షెడ్యూల్ చేయబడిన విధంగా కార్యకలాపాల క్యాలెండర్‌కు కట్టుబడి సాంకేతిక సెమినార్‌లు, స్మారక కార్యక్రమాలు,హిందీ పఖ్వాడా వంటి హిందీ సంబంధిత కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని ఆఆ సంస్థలను కోరారు.ఈ సందర్భంగా 2024లో హిందీ అమలులో ప్రశంసనీయమైన కృషికి గుర్తింపుగా విజయవాడలోని టోలిక్ ఆధ్వర్యంలోని మొత్తం 42 సభ్య కార్యాలయాలు ప్రతిష్టాత్మక రాజభాషా షీల్డ్‌తో సత్కరించాయి.వీటిలో 20 కార్యాలయాలకు సర్వశ్రేష్ఠ పురస్కార్ అవార్డు లభించగా, 22 కార్యాలయాలకు ఉత్తమ్ పురస్కార్ అవార్డు లభించింది. ముఖ్యంగా, ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయం, విజయవాడ ఉత్తమ ఇన్‌హౌస్ మ్యాగజైన్‌గా మొదటి బహుమతిని పొందగా, ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఎ&ఈ), ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఆడిట్),ఏపి సంయుక్తంగా ఈ విభాగంలో ద్వితీయ బహుమతిని కైవసం చేసుకుంది.ఈ వేడుక హిందీ ఆధారిత పోటీలలో ప్రతిభను చాటుకుంది, 42 కేంద్ర ప్రభుత్వ సంస్థల నుండి 125 మంది ఉద్యోగులు మరియు అధికారులు హిందీ న్యూస్ రీడింగ్, నోట్ & డ్రాఫ్టింగ్, ఎస్సే రైటింగ్, పద్య పఠనం, వక్తృత్వం, క్విజ్ మరియు అంతాక్షరితో సహా వివిధ ఈవెంట్‌లలో పోటీ పడ్డారు.మొత్తం 51 మంది విజేతలకు 2025 ఫిబ్రవరి 4 నుండి 18వ తేదీ వరకు జరిగిన పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి డిఆర్‌ఎం నరేంద్ర ఎ. పాటిల్ చేతుల మీదుగా సర్టిఫికేట్‌లను ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో గుంటుపల్లి వ్యాగన్ వర్క్‌షాప్ చీఫ్ వర్క్‌షాప్ మేనేజర్ ఎస్.శ్రీనివాస్,ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ ఎం. లక్ష్మీకాంత్ రెడ్డి, ఆర్ఆర్ఐ ఇన్‌చార్జి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బి. వెంకటేశ్వర్లు, ఎఫ్‌సిఐ జిఎం విజయ్ కుమార్ యాదవ్, విజయవాడ పరిధిలోని వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థల రీజనల్ పాస్‌పోర్ట్ అధికారి శివ హర్ష, ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ క్షేత్రం సందర్శించిన జర్మనీ బృందం

విశాలాంధ్ర-ఉయ్యూరు : ఉయ్యూరు మండలం బోళ్లపాడు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను జర్మన్ ప్ర భుత్వ బ్యాంక్ కేఎఫ్ డబ్ల్యూ దక్షిణాసియా డైరెక్టర్ కారోలిన్ గాస్పర్ బృందం బుధవారం సందర్శించింది. గ్రామానికి చెందిన సి.మోహన్రావు వ్యవసాయక్షేత్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ పార్థసారథి నేతృత్వం లో సందర్శించి ప్రకృతి వ్యవసాయ సార్వత్రిక సూత్రాలపై ఏర్పాటుచేసిన చక్రంను పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ తొమ్మిది సార్వత్రిక సూత్రాలు రైతులకు, ప్రజల ఆ రోగ్యానికి, పర్యావరణానికి ఎలాంటి ప్రయోజనాలు కలిగిస్తాయన్నది రైతు సాధికార సంస్థ ఎగ్జిగ్యూటివ్ వైస్ చైర్మన్ టి.విజయ్కుమార్ వివరించారు. అనంతరం మోహన్ రావు కు చెందిన అరటి ఏ గ్రేడ్ వ్యవసాయ క్షేతం సందర్శించి ప్రకృతి వ్యవసాయ సూత్రాలను, అనుసరిస్తున్న విధానాలను పరిశీలించారు. అరటి క్షేత్రానికి అనుగుణంగా 20 సెంట్ల విస్తీర్ణంలో అనుసరిస్తున్న ఏటీఎం నమూనాను పరిశీలించారు. ఈసందర్భంగా కారోలిన్ మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయ కార్యక్రమ అమలులో మహిళలు మార్గదర్శకులుగా వ్యవహరిస్తూ వారి కుటుంబ ఆ రోగ్యాలతో పాటు, గ్రామ ప్రజల ఆరోగ్యం, నేల ఆరోగ్యం కాపాడుతూ నేలతల్లి సేవలో తరించడం అభినందనీయమన్నారు. రైతుసాధికార సంస్థ సీనియర్ థిమాటిక్ లీడ్లతరు, సుధాకర్, సురేశ్, వ్యవసాయ శాఖ గన్నవరం ఏడీఏ సునీల్, ఏఓ నిస్సీగ్రేస్, ప్ర కృతి వ్యవసాయ ప్రాజెక్ట్ అధనపు మేనేజర్ నాగమల్లీశ్వరి, ఎంపీటీసీ గంగారత్నం తదితరులు పాల్గొన్నారు.

దేశం కోసం ప్రాణాలర్పించిన మన్యం వీరుడు అల్లూరి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : దేశం కోసం ప్రాణాలర్పించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని పలువురు నాయకులు కొనియాడారు.బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆదివాసీలను కూడగట్టి సాయుధ పోరాటం చేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 101 వ వర్థంతి సందర్భంగా బుధవారం గాంధీనగర్ ఇఫ్టూ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. రామకృష్ణ మాట్లాడుతూ నాటి బ్రిటిష్ పాలకులు దేశ సంపదను దోపిడీ చేయటమే కాకుండా దేశ ప్రజలను బానిసలుగా చేసుకుని చిత్రహింసలు పెట్టారు,వారి అరాచకాలకు వ్యతిరేకంగా మన్యం ప్రజలను కూడగట్టి గంటా దొర, మల్లు దొర, అగ్గి దొర లాంటి వారిని దళాలుగా ఏర్పరచి బ్రిటిష్ సైన్యానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని నడిపిన వీరుడు అల్లూరి. నేటి మన పాలకులు దేశ వనరులను అటవీ సంపదను పెట్టుబడిదారులు కి, కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు వారిని అడవుల నుంచి దూరం చేసే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు.అందులో భాగంగానే ఆపరేషన్ కగార్ సృష్టించి అంతర్ యుద్ధం చేస్తూ న్నారని విమర్శించారు.

తమ స్వార్థం కోసం సామ్రాజ్యవాద దేశం అమెరికా టారిఫ్ యుద్ధాన్ని ప్రకటించింది. తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ మందగమనంలో ప్రయాణించే పరిస్థితి ఏర్పడుతుం దని ఆవేదన వ్యక్తం చేశారు.అల్లూరి లాంటి వారి త్యాగాల వెలుగులో యువత దేశం కోసం సమాజ మార్పు కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్షుడు కెవి రమణ, షేక్ మీరావాలి, పెద్దిరాజు, టి.శ్రీను,సుబ్బారావు,అరుణోదయ శ్రీను, నాని తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వతంతోనే

క్రైస్తవుల అభివృద్ధి

పాస్టర్ల గౌరవ వేతనం ఇచ్చిన సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన ఈటె స్వామిదాసు

విశాలాంధ్ర-విజయవాడ: క్రైస్తవుల అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామిదాసు అన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని పాస్టర్లకు ఈస్టర్ సందర్బంగా ఏడు నెలల గౌరవ వేతనం విడుదల చేసినందకు కృతజ్ఞతలు తెలుపుతూ బుధవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు క్రైస్తవులకు అండగా ఉంటుందని, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉంటేనే క్రైస్తవులకు అభివృద్ధి జరుగుతుందన్నారు.క్రైస్తవుల అభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. గత సంవత్సరం జూలై నుండి నవంబర్ వరకు పాస్టర్లకు 7 నెలల గౌరవ వేతనాన్ని విడుదల చేసినందకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. క్రైస్తవులు అభివృద్ధి చెందాలనే ఆలోచనతో అన్ని విధాలుగా క్రైస్తవులకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కొనియాడారు. గౌరవం వేతనం పొందాలనుకునే పాస్టర్లకు త్వరలోనే నూతన ఎన్‌రోల్‌మెంట్ నోటిఫికేషన్ వస్తుందని దానికి సంబంధించి డాక్యుమెంట్‌లు సిద్ధం చేసుకోవాల ని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ జిల్లా అధ్యక్షులు మోహన్ రావు, వైస్ ప్రెసిడెంట్ పుష్ప రాజు, చార్లెస్, చాట్ల రాజ శేఖర్, నూజివీడు ప్రభాకర్, బిషప్ జీవరత్నం, పాస్టర్స్ జయరాజ్, రాజారావు, జూన్ బాబు, ఫిలిప్పీ, యేసయ్య లతో పాటు వివిధ జిల్లాల నుంచి పాస్టర్లు పాల్గొన్నారు.

పిల్లలకు ఆటపాటలు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండల కేంద్రమైన గుడ్లవల్లేరు స్థానిక శాఖ గ్రంథాలయంలో పిల్లలకు నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం మన భారత మాజీ మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చరిత్ర గురించి పిల్లలతో చదివించి ఆవిడ ధైర్యసాహసాలను పిల్లలకు వివరించారు. అనంతరం పిల్లలకు ఇష్టమైన కథలను చదివించి డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. అలాగే రోజుకు ఒక ఆటలో భాగంగా పిల్లలకు కారమ్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు జూనియర్, సీనియర్ విభాగాల వారీగా ముగింపు కార్యక్రమంలో బహుమతి ప్రధానం చెయ్యడం జరుగుతుందని గ్రంథాలయ అధికారిని వాణి తెలిపారు.

అమ్మవారికి లక్ష మల్లెల పూజ

విశాలాంధ్ర-చల్లపల్లి : ఆర్యవైశ్యుల ఇలవేలుపు శ్రీకన్యకా పరమేశ్వరీ అమ్మవారి జన్మదినోత్సవ వేడుకలు బుధవారం చల్లపల్లిలో వైభవంగా జరిగాయి. స్థానిక పొట్టిశ్రీరాములు వీధిలోని శ్రీఆర్య వైశ్య సంఘ భవనం నుంచీ ఆర్యవైశ్య యువజన సంఘం వారిచే పల్లకీసేవ, శ్రీవాసవీ మహిళా మండలి వారిచే 58 రకాల పూలు, పండ్లను ఊరేగింపుగా పెదకళ్లేపల్లి రోడ్డులోని శ్రీకన్యకా పరమేశ్వరీ అమ్మవారి దేవాలయానికి తీసుకువెళ్లారు. ఆలయంలో అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన, లక్షల మల్లెల పూజలను ఆలయ అర్చకులు మామిళ్లపల్లి శివరామకృష్ణ, లంక చక్రపాణిలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. కళ్యాణమండపం అధ్యక్ష, కార్యదర్శులు కొల్లిపర మధు, అన్నవరపు పాండురంగారావు, జూపూడి సాయి, వరదా హరిగోపాల్, వరదా రాజశేఖర్, రాంప్రసాద్, తమ్మన సతీష్, గోళ్ల ద్రోణ, కొల్లిపర నళిని, తమ్మన సాంబశివరావు, మణికంఠ తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.